జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 17 జనవరి 2026 | సంపుటి : 1 | సంచిక : 17 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మోదీని కలిస్తే తప్పేంటి?



- నిర్మల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆయన మన దేశానికి ప్రధానమంత్రి
- పీఎం అనుమతిస్తే ఎయిర్‌పోర్ట్స్, పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తాయి
- రాష్ట్రాభివృద్ధికి ఎవరినైనా కలుస్తా..
- పొన్కల్ వద్ద గోదావరిపై సదర్మట్ బరాజ్ ప్రారంభం
- ఈ ప్రాజెక్టుకు పొద్దుటూరి నర్సారెడ్డి పేరు, చనాఖాకొరాటకు సి.రామచంద్రారెడ్డి పేరు
- చనాఖాకొరాట ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేసిన సీఎం

**నిర్మల్**

నరేంద్ర మోదీ తనకు బంధువేమీ కాదని, తనకు చుట్టరికం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'నరేంద్ర మోదీని రేవంత్‌రెడ్డి పదేపదే కలుస్తుంటారని చాలామంది అంటున్నారు. ఆయన మన దేశానికి ప్రధానమంత్రి. ఆయన్ను కలిస్తే తప్పేంటి? ఆయన అనుమతిస్తే ఎయిర్‌పోర్టు వస్తుంది, పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తాయి. నేను ఆయన్ను కలిసేందుకు వెళ్లినప్పుడు మంత్రులతో పాటు బీజేపీ ఎంపీలు కూడా నా వెంట ఉంటారు. రాష్ట్రానికి మేలు జరుగుతుందంటే ఎవరినైనా, ఎన్నిసార్లైనా కలుస్తా..' అని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ వద్ద గోదావరిపై నిర్మించిన సదర్మట్ బరాజ్‌ని ఆయన ప్రారంభించారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో 'ప్రజాపాలనప్రగతిబాట' బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'కొమురం భీమ్, రాంజీ గోండ్ పుట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటి గడ్డ. జల్ జంగిల్ జమీన్ పోరాటం - మిగతా2లో



## ప్రజలకు జవాబుదారీగా ఉన్నంత కాలం వ్యవస్థలు బలంగా ఉంటాయి

- లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా
- వ్యవస్థలు తాము తీసుకొనే నిర్ణయాలను ప్రజలకు బహిర్గతంచేయడం పారదర్శకత కిందికి వస్తుంది
- సమ్మిళితత్వం ప్రతి గొంతుకూ భరోసా కల్పిస్తుంది
- అణగారిన వర్గాల గొంతును విని, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి మాటకు గౌరవమిచ్చినప్పుడు వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది

5



## స్టార్టప్‌లలో నాయకత్వ స్థానానికి ఎదగాలి

- రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలి
- కృత్రిమ మేధ(ఏఐ)లో మనం ముందంజలో ఉండాలి
- రాబోయే పదేళ్లలో నూతన స్టార్టప్ ఆవిష్కరణలు, సాంకేతికతకు మనమే సారథ్యం వహించేలా ఎదగాలి



## ముంబై కోటపై బీజేపీ జెండా!

- బీఎంసీ పోరులో ఘనవిజయం.. శివసేన 28 ఏళ్ల ఆధిపత్యానికి గండి
- కలిసి పోటీ చేసినా ఠాక్రేలకు ఓటమే.. పురపాలికలన్నింటా మహాయుతి జోరే
- రాష్ట్రవ్యాప్తంగా 29కి గాను 25 చోట్ల గెలుపు.. లాతూర్ మినహా కాంగ్రెస్‌కు మొండిచేయే
- చంద్రపూర్‌లోనూ మెజారిటీకి చేరువగా.. ఊసులో లేకుండా పోయిన పవార్ పార్టీ
- సొంత గడ్డ పుణెలోనూ ఘోర పరాభవం

5

# ఇదే చివరి అవకాశం



- రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- ఎనిమిది వారాల గడువు ఇవ్వాలన్న వినతిని తోసిపుచ్చిన ధర్మాసనం
- స్పీకర్ తీరు కోర్టు ధిక్కరణేనంటూ వాదించిన కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ తరఫు లాయర్లు

**న్యూఢిల్లీ**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేల్లో చివరి ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన అనర్హత పిటిషన్ల విచారణను అసెంబ్లీ స్పీకర్ ఇంకా ముగించకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే చివరి అవకాశమని.. మిగిలిన అనర్హత పిటిషన్లపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనంటూ అల్టి మేటం జారీ చేసింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి 8 వారాల గడువు ఇవ్వాలంటూ స్పీకర్ కార్యాలయం చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. స్పీకర్ తీసుకోబోయే నిర్ణయాలతో పాటు ఇప్పటివరకు జరిగిన పురోగతిపై తదుపరి విచారణ నాటికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఇరుపక్షాలు వాడీవేడిగా మిగతా వాదనలు వినిపించాయి. బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్లలో ప్రతివాదులుగా పేర్కొన్న తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అభిషేక్ మను సింఘ్వీ, నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్పీకర్ కంటి శస్త్రచికిత్స చేయించుకున్నారు. రెండు రోజులపాటు ఆస్పత్రిలో ఉన్నారు. అలాగే అసెంబ్లీ సెక్రట రీ జనరల్ కూడా మారారు. ప్రస్తుతం అసెంబ్లీ సమా వేశాలు జరుగుతున్నాయి. అందువల్ల పిటిషన్ల విచారణలో జాప్యం జరిగింది. ఇప్పటికే కొన్ని -



## పార్టీ కార్యకర్తను చూసి గర్వపడుతున్నా

- 'శక్తివంతమైన ప్రజలు ఎన్డీఏ ఎజెండాకు సుపరిపాలనకు పట్టం కట్టారు
- ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏతో ప్రజలు ఏవిధంగా భాగస్వామ్యమయ్యారో చూపుతున్నాయి
- మహాయుతి కూటమి రాబోయే రోజుల్లోనూ ఇదే విధమైన ట్రాక్ రికార్డును మెయింటెన్ చేస్తుంది
- ప్రతిపక్షాల అబద్ధాలను సమర్థవంతంగా తిప్పికొడుతుంది
- మున్సిపల్ ఎన్నికల్లో ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు

5

# భూ భారతి కేసులో 15 మంది అరెస్టు

- పరారీలో మరో 9 మంది నిందితులు
- జనగామ కేంద్రంగా రిజిస్ట్రేషన్ చలానా మోసాలు
- రూ.3.90 కోట్ల సర్కారు ఆదాయం దారి మళ్లింపు
- మొబైల్ అప్లికేషన్ ద్వారా ఖజానాకు గండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ వెల్లడి




**వరంగల్**

ధరణి, భూభారతి పోర్టల్‌లో లొసుగులను ఆసరాగా చేసుకొని రిజిస్ట్రేషన్ చలానాల సొమ్మును కాజేసిన కేసులో పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు. ఈ కుంభకోణానికి సంబంధించి మొత్తం 24 మందిపై కేసు నమోదు చేయగా.. 9 మంది పరారీలో ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీ ఈ వివరాలను వెల్లడించారు. మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ కేంద్రాలు నిర్వహించే వ్యక్తులు ముఠాగా ఏర్పడి మొబైల్ అప్లికేషన్ వినియోగించి ప్రభుత్వ ఆదాయానికి రూ.3.90 కోట్ల గండి కొట్టినట్లు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంగా ఈ మోసాలు జరుగుతున్నట్లుగా పోలీస్ శాఖకు సమాచారం అందిందని, దీంతో ఈ నెల 7న జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫైనాన్స్, ఫోర్జరీ, సైబర్ క్రైం, - మిగతా2లో

# మోదీని కలిస్తే తప్పేంటి?

-మొదటిపేజీ తరువాయి

ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. కానీ పదేళ్లలో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగింది. ఒకప్పుడు ఎర్రబస్సు ఎరగని ఆదిలాబాద్ జిల్లాకు ప్రస్తుతం ఎయిర్‌బస్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత పథకాన్ని ప్రారంభించి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తీరుతాం. ఆదిలాబాద్ జిల్లాలో పదివేల ఎకరాల్లో అతిపెద్ద పారిశ్రామికవాడ, నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. నా సొంత జిల్లా పాలమూరుతో సమానంగా ఉమ్మడి ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తా. చనాఖాకొరటాకు సి.రామచంద్రారెడ్డి పేరు, సదర్మట్ బరాజ్‌కు పొద్దుటూరి నర్సారెడ్డి పేరు పెడుతున్నాం..' అని సీఎం ప్రకటించారు.

వాళ్ల తప్పులు, అప్పులే ఉరితాడుగా మారాయి..

'గత పాలకులు చేసిన తప్పులు, అప్పులు రాష్ట్రానికి ఉరితాడుగా మారాయి. అప్పటి ప్రభుత్వం పదేళ్లలో చిన్న సమస్యలను కూడా పరిష్కరించకపోవడం, పట్టించుకోకపోవడంతోనే చనాఖాకొరట, సదర్మట్ వంటి బరాజ్‌ల పనులు పెండింగ్‌లో ఉండిపోయాయి. మా ప్రభుత్వం వచ్చాక, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇరిగేషన్ మంత్రి అయ్యాక సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం. కానీ ఫామ్‌హౌస్‌లో ఉండేటాయన శుక్రాచార్యుడిలా తెరవెనుక ఉంటే, మారీచుడు, సుబాహుల్లా బావబామ్మర్దులు అడ్డుపడుతున్నారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ పేరిట గొప్ప నగరాన్ని నిర్మిస్తున్నాం. ప్రపంచంలోని ప్రతి కంపెనీ ఇక్కడ పెట్టుబడి పెడుతుంది. ముందుచూపుతో అభివృద్ధి చేపడుతుంటే రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారు. అనుభవంతో అభివృద్ధికి సహకరించడం చేతకాకపోతే ఫామ్‌హౌస్‌లో మౌనంగా ఉండాలి..' అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.

**సౌత్ కుంభమేళా మేడారం**

'ప్రపంచలోనే అతిపెద్ద గిరిజన జాతరైన సమ్మక్క, సారలమ్మ మేడారం జాతర.. సౌత్ కుంభమేళా లాంటిది. రూ.300 కోట్లతో నిర్మించిన అమ్మవార్ల గుడులను, చేసిన అభివృద్ధి పనులను ఈ నెల 19న ప్రారంభిస్తాం. ఆదిలాబాద్ జిల్లాలోని నాగోబా ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అడిగిన మేరకు రూ.22 కోట్లు మంజూరు చేశాం..' అని సీఎం తెలిపారు.

**మంచివాళ్లనే గెలిపించండి**

'రేపోమాపో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మంచివాళ్లను గెలిపించుకోవాలి. మున్సిపాలిటీలు అభివృద్ధి కావాలంటే పది ఖర్చు పెట్టి, వందలు వెనకేసుకునే వాళ్లను కాకుండా మంచోణ్ణి, మనోణ్ణి గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికల్లో 66 శాతం సర్పంచ్ స్థానాలను గెలుపొందాం. మేము పాలకులు కాదు..సేవకులం.. ప్రజల మనసులు గెలుస్తున్నాం..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.



**గోదావరి నీళ్లను వదులుకోం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

గోదావరి నదీ జలాల విషయంలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గోదావరి జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా తాము వదులుకోబోమన్నారు. పోలవరంనల్లమలసాగర్‌ను వ్యతిరేకిస్తూ తాను, సీఎం రేవంత్‌రెడ్డి..కేంద్ర ప్రభుత్వాన్ని, ట్రిబ్యునల్‌ను కలిశామని ఉత్తమ్ వెల్లడించారు. చనాఖాకొరాట కోసం రూ.100 కోట్లు విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. దక్షిణ కశ్మీరాన్ని తలపించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి చెప్పారు. రూ.100 కోట్లతో బాసర అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, బొజ్జు పటేల్, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీలు దండె విఠల్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రైతులను అడ్డుకున్న పోలీసులు**

ఇబ్రహీంపట్నం (కోరుట్ల): సదర్మట్ ప్రాజెక్టు నుంచి గంగనాల ప్రాజెక్టుకు నిరంతరం నీళ్లు వచ్చేలా చూడాలని కోరుతూ సీఎంకు వినతిపత్రం ఇచ్చేందుకు జగిత్యాల జిల్లా రైతులు సిద్ధం అయ్యారు. అయితే పోలీసులు వారిని అనుమతించలేదు.

**చనాఖాకొరట నుంచి నీళ్లు విడుదల**

సాక్షి, ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం హత్తిఘాట్‌లోని చనాఖాకొరట పంప్‌హౌస్ వద్ద మీట నొక్కిన సీఎం రేవంత్‌రెడ్డి నీటిని ప్రధాన కాలువలోకి విడుదల చేశారు. అనంతరం కాలువలో పారుతున్న నీటికి పూజలు నిర్వహించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. మంత్రులు ఉత్తమ్, జూపల్లి, సుదర్శన్‌రెడ్డి, నగేష్‌తో పాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్- ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'నల్లమల సాగర్' ఆపితేనే చర్చలకు

హైదరాబాద్



ఏపీ, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన రెండు రాష్ట్రాల అధికారులతో ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని సీడబ్ల్యూసీ సమావేశ మందిరంలో సమావేశం కానుంది. ఈ మేరకు సీడబ్ల్యూసీలోని ప్రాజెక్టుల మదింపు విభాగ చీఫ్ ఇంజనీర్, కమిటీ సభ్య కార్యదర్శి రాకేశ్‌కుమార్ గత బుధవారం ఇరు రాష్ట్రాలకు మీటింగ్ నోటీస్ పంపించారు. అయితే పోలవరంబనకచర్ల/నల్లమల సాగర్ డీపీఆర్ త యారీ ప్రక్రియతోపాటు ఆ ప్రాజెక్టు అక్రమ నిర్మాణానికి ఏపీ చేస్తున్న ప్రయత్నాలను, ఆ ప్రాజెక్టు ప్రీ ఫీజబిలిటీ రిపోర్ట్ మదింపును కేంద్రం జల సంఘం తక్షణమే విరమించుకుంటనే ఈ కమిటీ సమావేశానికి హాజరవుతామని తెలంగాణ రాష్ట్రం స్పష్టం చేసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గత జూలై 16న ఢిల్లీలో తెలంగాణ, ఏపీ సీఎంలతో నిర్వహించిన సమావేశంలో సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. రెండు రాష్ట్రాల మధ్య నీటి విషయంలో అపరిష్కృతంగా ఉన్న ఆందోళనలపై సమగ్ర అధ్యయనం జరపడంతోపాటు వాటిని సాంకేతిక దృక్పథంతో పరిష్కరించి సమర్థవంతంగా, సమన్యాయంతో నీటి పంపకాలు జరిపేందుకు సాధ్యమైన పరిష్కారాలను సూచించడానికి ఈ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. మూడు నెలల్లోగా నివేదికను సమర్పించాలని కమిటీని కోరింది. ఇందుకోసం అవసరమైన ఇతర విభాగాల అధికారులు/నిపుణుల సేవలను వాడుకోవాలని కమిటీకి సూచించింది.

**మీటింగ్ ఎజెండాలో ...**

ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాలకు సంబంధించిన కీలక సమస్యలను తదుపరి చర్చల కోసం ఇరు రాష్ట్రాలు కమిటీ ముందు ఉంచాలి. కమిటీలో చర్చించేందుకు ఆయా అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కృష్ణానది యాజమ్యాన బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరినది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) అందించాలి.

కమిటీ సహకరించడంతోపాటు కమిటీ కార్యకలాపాల్లో పాల్గొనడానికి నిపుణులు/అధికారులను ఎంపిక చేయాలి.

చైర్మన్ అనుమతితో ఇతర ఏ అంశాలపైనా కమిటీ చర్చిస్తుంది.

**సమావేశానికి హాజరు కావాలంటే....**

పోలవరంబనకచర్ల/ నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ ప్రక్రియతోపాటు ఆ ప్రాజెక్టు అక్రమ నిర్మాణానికి ఏపీ చేస్తున్న ప్రయత్నాలను, ఆ ప్రాజెక్ట్ ప్రీ ఫీజబిలిటీ రిపోర్ట్ మదింపునకు కేంద్ర జల సంఘం చేపట్టిన ప్రక్రియను తక్షణమే విరమించుకుంటేనే కమిటీ సమావేశానికి హాజరవుతామని తెలంగాణ రాష్ట్రం తేల్చి చెప్పింది. డీపీఆర్ తయారీ, పీఎఫ్ఆర్ మదింపు వంటి ప్రక్రియలు జరిగిపోయాక, చర్చలు జరిపినా ఫలితం ఉండదని, ఇలాంటి స్థితిలో సమావేశానికి రాలేమని స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయపర చర్యలు తీసుకునేందుకు ఉన్న మార్గాలను అవసరమైతే పరిశీలిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఇటీవల కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాశారు.

గత ఏడాది జులై 16న కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల సీఎంలతో జరిగిన సమావేశ ఎజెండాలో పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై చర్చను చేర్చరాదని ఆ సమావేశానికి ముందే తాము లేఖ రాశామని తెలంగాణ గుర్తు చేసింది. కేంద్ర జలశక్తి శాఖ గత డిసెంబర్ 4న జారీ చేసిన సూచనలకు విరుద్ధంగా ఏపీ ప్రాజెక్టు నిర్మాణానికి అక్రమ చర్యలతోపాటు డీపీఆర్ తయారీ ప్రక్రియను చేపట్టడంతో తాము సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని తెలియజేసింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు మదింపును సీడబ్లూసీ, కేంద్ర జలశక్తి శాఖ ఎలా చేపడతాయని తాము ఈ పిటిషన్‌లో సవాలు చేశామని పేర్కొంది. మరోవైపు ఏపీ పోలవరంనల్లమల్ల సాగర్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ ప్రక్రియను చేపట్టగా, సీడబ్ల్యూసీ ఆ ప్రాజెక్టు ప్రీఫీజిబిలిటీ రిపోర్ట్ మదింపు విషయంలో ముందడుగు వేసిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రక్రియలు పూర్తయితే వాటికి వ్యతిరేకంగా చర్చలు జరపడంలో అర్థం ఉండదని, అలా చేస్తే తమకు ఎలాంటి ఉపశమనం లభించదని స్పష్టం చేసింది.

## ఇదే చివరి అవకాశం

-మొదటిపేజీ తరువాయి

అంశాలను పరిష్కరించాం. మరికొన్నింటిపై తీర్పును రిజర్వ్ చేశాం. మిగిలిన వాటిని పూర్తి చేయడానికి మరో 8 వారాల సమయం ఇవ్వండి'అని ముకుల్ రోహత్గీ ధర్మాసనాన్ని కోరారు.

**కావాలనే జాప్యం చేస్తున్నారు: బీఆర్ఎస్ తరపు లాయర్లు**

ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలను పిటిషనర్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ తరపు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు తీవ్రంగా ఆక్షేపించారు. ఇది ముమ్మాటికీ కోర్టు ధిక్కరణేనని ఆయన వాదించారు. 'రెండు వారాల్లో తేల్చేస్తామని గతంలోనే కోర్టుకు హామీ ఇచ్చారు. కానీ మూడు నెలలైనా అతీగతీ లేదు. ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత అధికార పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడేమో ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెబుతున్నారు. ఇది పచ్చి మోసం. ఇది ఓపెన్ అండ్ షట్ కేస్. దీనికి విచారణ పేరుతో కాలయాపన చేయడం సరికాదు. ట్రిబ్యునల్ (స్పీకర్) ఈ రోజు వరకు కేసును కనీసం తాకలేదు'అని శేషాద్రి నాయుడు కోర్టు దష్టికి తెచ్చారు. స్పీకర్ కార్యాలయం కావాలనే జాప్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం ధర్మాసనం స్పందిస్తూ.. రెండు వారాల్లో మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌లకు సంబంధించి దాఖలైన అనర్హత పిటిషన్లపై తీసుకున్న చర్యలను తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే కనీసం నాలుగు వారాల గడువైనా ఇవ్వాలని స్పీకర్ తరపు న్యాయవాదులు కోరగా రెండు వారాల్లో పురోగతి చూపిస్తే నాలుగు వారాల సమయం ఇస్తామని చెబుతూ విచారణను వాయిదా వేసింది.

## భూ భారతి కేసులో 15 మంది అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

క్రిమినల్‌తోపాటు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు.

సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లాకు చెందిన పసునూరి బసవరాజు, జెల్లా పాండు, మహేశ్వర్ గణేశ్ అనే ముగ్గురు వ్యక్తులు మీసేవ కేంద్రాలు నిర్వహిస్తూ భూ భారతి వెబ్‌సైట్‌లో భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్‌లు బుక్ చేసేవారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించే పద్ధతిలో దరఖాస్తుదారుల నుంచి డబ్బులు తీసుకొని ప్రభుత్వానికి చెల్లించే క్రమంలో మోసాలకు పాల్పడేవారు. పెద్ద మొత్తంలో దరఖాస్తులు స్వీకరించేందుకు.. ఆన్‌లైన్ కేంద్రాలు నిర్వహించే జనగామకు చెందిన గాజులపాటి శ్రీనాథ్, ఎనగందుల వెంకటేశ్, కొడుతూరి శ్రావణ్, కొడకండ్లకు చెందిన కొలిపాక సతీశ్, నర్మెట కు చెందిన తాడూరి రంజిత్, యాదాద్రి జిల్లా ఆత్మకూరుకు చెందిన దుంపల కిషన్‌రెడ్డి, తుర్కపల్లికి చెందిన దశరొవీవీథ మేగావత్, యాదగిరిగుట్టకు చెందిన నారా భానుప్రసాద్, గోపగాని శ్రీనాథ్, మహబూబ్‌నగర్ జిల్లా ఆమనగల్‌కు చెందిన కమల్ల శివకుమార్, ఒగ్గ కరుణాకర్, ఆలేటి నాగరాజుతో ముఠాగా ఏర్పడి వారిద్వారా దరఖాస్తులు తెప్పించుకొనేవారు. మధ్యవర్తులుగా ముఠాలో చేరిన సభ్యులకు ప్రతీ దరఖాస్తుకు 10 నుంచి 30శాతం వరకు కమీషన్ ముట్టజెబుతూ ప్రధాన నిందితులు రూ.కోట్లు కొల్లగొట్టారని సీపీ వెల్లడించారు.

**మొబైల్ అప్లికేషన్ ద్వారా..**

ప్రధాన సూత్రధారులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు, మహేశ్వరం గణేశ్‌లు ధరణి, భూభారతిలో ఉన్న లొసుగుల ఆధారంగా.. ప్రభుత్వానికి చెల్లించే డబ్బులను మొబైల్ అప్లికేషన్ ద్వారా తమ జేబుల్లో మళ్లించుకునేవారని వరంగల్ సీపీ చెప్పారు. జనగామ, యాదాద్రిలో జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబంధించిన లావాదేవీల్లో రూ.3.90 కోట్లను ప్రభుత్వ ఖజానాకు వెళ్లకుండా గండికొట్టారని పేర్కొన్నారు. ఇందులో జనగామ జిల్లా నుంచి రూ.17 లక్షలకు పైగా, యాదాద్రి జిల్లా నుంచి రూ.3.72 కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కుంభకోణంపై జనగామ జిల్లాలో 7 కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కే సులు నమోదయ్యాయన్నారు. అరెస్టు చేసిన నిందితుల నుంచి రూ.63.19 లక్షల నగదు, రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్‌టాపలు, ఐదు డెస్క్‌టాప్ కంప్యూటర్లు, 17 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకునట్లు, బ్యాంకులో రూ.లక్ష ఫ్రీజ్ చేసినట్లు వివరించారు. మిగతా డబ్బును నిందితులు ఖర్చు చేశారని, పరారీలో ఉన్న మరో 9 మంది నుంచి కొంత రికవరీ చేయాల్సి ఉందని అన్నారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, రఘునాథపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సై నరేశ్, శ్రవణ్‌కుమార్‌లను సీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

## పరీక్ష ఫలితాల ఆధారంగా పాయింట్లు

హైదరాబాద్

టీచర్లకూ టార్గెట్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. విద్యార్థుల ఫలితాల ఆధారంగా గ్రేడ్లు ఇవ్వనుంది. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల మార్కులను కొలమానంగా తీసుకోనుంది. ప్రభుత్వం నియమించిన విద్యాకమిటీ కూడా ఈ మేరకు సిఫార్సులు చేసేందుకు సిద్ధమైంది. పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఈ చర్యలు అనివార్యమని కమిటీలోని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. టీచర్లు, లెక్చరర్లలో మరింత జవాబుదారీ తనం పెంచాల్సిందేనని సీఎం సూచించినట్టు తెలిసింది. ఇటీవల భేటీ అయిన విద్యా కమిటీ ఈ అంశంపై లోతుగా చర్చించింది. ఇతర రాష్ట్రాల్లో ఈ తరహా విధానాలు అమలు చేస్తున్నారని కమిటీ సభ్యులు అంటున్నారు. దీనిపై కొంత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదికను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రభుత్వానికి సమర్పిస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. మౌలిక వసతులు లేని ప్రభుత్వ స్కూళ్లల్లో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకుండా టార్గెట్లు పెడితే సహించేది లేదని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**ఎన్ఈపీ ప్రామాణికం**

టీచర్స్ ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ ఉండాలని జాతీయ విద్యా విధానం2020 (ఎన్ఈపీ) సూచిస్తోంది. ఇప్పటి వరకూ ఎన్ఈపీని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. పాఠశాల విద్యలో అనేక ఇబ్బందులున్నాయని చెబుతోంది. అయితే రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయనే విమర్శ ఎక్కువగా వస్తోంది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలోనూ ఇది వెల్లడైంది. టెన్త్ విద్యార్థులు సైతం ఇంగ్లిష్, మేథ్స్‌లో 70 శాతం వెనుకబడి ఉన్నారని తెలిపింది. ప్రాథమిక విద్యలో రెండంకెల లెక్కలు కూడా చేసే పరిస్థితి లేదని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అధ్యయనంలో ఇంటర్ విద్యలో విద్యార్థులు బట్టీ చదువులతో నెట్టుకొస్తున్నారు. 80 శాతం ప్రభుత్వ కాలేజీల్లో ఫలితాలు పడిపోతున్నాయి. ప్రాక్టికల్స్‌పై కనీస అవగాహన కూడా ఉండటం లేదని తేల్చారు. వీటిని సరిచేయడానికి ఎన్ఈపీలోని కొన్ని విధానాలు అనివార్యమని ప్రభుత్వం నియమించిన తెలంగాణ విద్యాపాలసీ కమిటీ అభిప్రాయపడుతోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత, పరిస్థితిని వివరించి ఈ విధానం తీసుకొస్తే మేలని కమిటీలోని పలువురు చెబుతున్నారు.

**ఫలితం లేకుంటే పాయింట్స్ డౌన్**

పాఠశాల, కాలేజీ స్థాయిలో విద్యార్థుల సంఖ్య, వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత, అందులోనూ ర్యాంకులను కొలమానంగా తీసుకోవాలన్నది కమిటీ సిఫార్సుగా తెలుస్తోంది. దీనిని సబ్జెక్టుల వారీగా కూడా విడగొడతారు. కాలేజీ, స్కూల్‌లో ఫలితాలు 90 శాతం ఉంటే కొన్ని పాయింట్లు ఇస్తారు. కాలేజీ ప్రిన్సిపాల్, స్కూల్ హెచ్ఎంకు ఇది వర్తిస్తుంది. సబ్జెక్టుల వారీగా ఫలితాలను ప్రామాణికంగా తీసుకొని ప్రతీ టీచర్స్‌కు పాయింట్లు ఇస్తారు. బదిలీలు, పదోన్నతుల్లో వీటినే కొలమానంగా తీసుకుంటారు. ఎక్కువ పాయింట్లు వచ్చిన టీచర్‌కు ప్రాధాన్యం ఇస్తారు. ఐదేళ్లుగా సంబంధిత సబ్జెక్టులో 40 శాతం కన్నా తక్కువ ఫలితాలు వస్తున్న టీచర్‌కు తొలి దశలో కౌన్సెలింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఆ తర్వాత రెండేళ్లల్లో కూడా ఫలితాల పురోగతి పెరగకపోతే ఏ తరహా చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ సభ్యులు చర్చిస్తున్నారు.

# ముంబై కోటపై బీజేపీ జెండా!

ముంబై

మహారాష్ట్రలో పురపాలక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి కూటమి మెరిసింది. ముఖ్యంగా దేశ ఆర్థిక రాజధాని ముంబైపై కాషాయ జెండా ఎగరేసింది. తద్వారా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై దాదాపు మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి ఎట్టకేలకు తెర దించింది. దేశంలోనే గాక ఆసియా ఖండంలోనే అత్యంత సంపన్న కార్పొరేషన్‌గా పేరొందిన బీఎంసీలో 227 కార్పొరేటర్ స్థానాలకు గాను అధికార మహాయుతి కూటమి భాగస్వాములు శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్)తో కలిసి బీజేపీ ఇప్పటికే 116 సీట్లను కైవసం చేసుకుంది. తద్వారా 114 స్థానాల మెజారిటీ మార్కును దాటేసింది. కడపటి ఫలితాలు అందేసరికి కాషాయ పార్టీ సొంతంగానే 87 స్థానాలు సాధించింది. తద్వారా 2017లో 82 సీట్లు సాధించిన సొంత రికార్డును అధిగమించింది. ఇంకా పలుచోట్ల ముందంజలో ఉంది. శివసేన (షిండే) 27 స్థానాలను గెలుచుకుంది. మహాయుతి కూటమిలోని మరో పార్టీ ఎన్సీపీ (అజిత్) 2 సీట్లు గెలుచుకుంది. బీఎంసీపై పట్టును ఎలాగైనా నిలుపుకునేందుకు ఠాక్రే సోదరులు శివసేన (ఎంబీటీ) సారథి ఉద్ధవ్, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ పరస్పర వైరానికి స్వస్తి పలికి ఎన్నికల ముంగిట చేతులు కలిపినా లాభం లేకపోయింది. వారి ఆశలపై ముంబై ఓటర్లు నీళ్లు చల్లారు. ఉద్ధవ్ సేన 64 సీట్లకు పరిమితం కాగా ఎంఎన్ఎస్ 6 చోట్ల మాత్రం నెగ్గింది. ఉద్ధవ్ పార్టీ కనీసం మరో 5 చోట్ల ముందంజలో ఉంది. బీఎంసీ సహా రాష్ట్రంలో 29 మున్సిపల్ కార్పొరేషన్లలో గురువారం ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం చేపట్టిన ఓట్ల లెక్కింపులో మహాయుతి ఆరంభం నుంచే స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. ముంబైతో పాటు అత్యధిక కార్పొరేషన్లను చేజిక్కించుకుంది. ఇక శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఘోర ఓటమే చవిచూసింది. భివండీ మినహా ఏ కార్పొరేషన్‌లోనూ కనీసం రెండంకెల స్కోరుకు కూడా చేరుకోలేక చతికిలపడింది. ముంబైలోనైతే ఒకే ఒక్క కార్పొరేటర్ స్థానానికి పరిమితమైంది! సొంత గడ్డ అయిన పుణెలో కూడా ఘోర పరాభవం పాలైంది. 165 స్థానాలకు గాను కేవలం నాలుగు సీట్లతో సరిపుచ్చుకుంది. అక్కడ బీజేపీ ఒంటరిగానే ఏకంగా 123 సీట్లు దక్కించుకుంది. ఇక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కూడా అత్యధిక పురపాలికల్లో నేలచూపులే చూసింది. బీఎంసీలో హస్తం పార్టీకి కేవలం 24 స్థానాలు దక్కాయి. లాతూర్ కార్పొరేషన్‌లో సొంతంగా మెజారిటీ సాధించడం ఒక్కటే ఆ పార్టీకి ఊరటగా నిలిచింది. మొత్తం 29 కార్పొరేషన్లకు గాను మహాయుతి కూటమి 25 స్థానాలను చేజిక్కించుకోవడం ఇప్పటికే ఖాయమైంది. పురపాలికల ఫలితాల పట్ల ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హర్షం వెలిబుచ్చారు.

**54 శాతం పోలింగ్**

మహారాష్ట్రలో అన్ని పురపాలికల గడువూ మూడు నుంచి ఐదేళ్ల క్రితమే ముగిసింది. నాటినుంచీ అధికారుల పాలనలో ఉన్న ఆ కార్పొరేషన్లకు గురువారం ఎన్నికలు జరిగాయి. మొత్తమ్మీద 54.77 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. కొత్తగా ఏర్పాటైన ఇచల్‌కరంజీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 69.76 శాతం ఓటింగ్ జరిగింది. 66.53 శాతంతో కొల్హాపూర్ రెండో స్థానంలో నిలిచింది. మీరాభయందర్‌లో అత్యల్పంగా 48.64 శాతం నమోదైంది. ముంబైలో 52.94 శాతం పోలింగ్ జరిగింది. ప్రతిష్టాత్మకమైన పుణెతో పాటు పంప్రీచించ్వాడ్, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్... ఇలా మెజారిటీ కార్పొరేషన్లలో బీజేపీ కూటమి హవాయే కొనసాగింది. శుక్రవారం రాత్రి పొద్దుపోయేసరికి మొత్తం 2,784 వార్డుల ఫలితాలు వెలువడగా వాటిలో బీజేపీ 1,372 చోట్ల గెలుపొందింది. లాతూర్ కార్పొరేషన్లో మాత్రం 70 స్థానాలకు గాను కాంగ్రెస్ 43 చోట్ల గెలిచింది. బీజేపీ 22 సీట్లకు పరిమితమైంది. చంద్రపూర్‌లో కూడా 66 స్థానాలకు గాను కాంగ్రెస్ 27 సీట్లు నెగ్గి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఉద్ధవ్ శివసేనకు 6 స్థానాలు దక్కాయి. రెండు పార్టీలూ కలిసి మేయర్ పదవి దక్కించుకోవచ్చంటున్నారు. జనవికాస్ సేనకు 3 సీట్లు రాగా ఇద్దరు స్వతంత్రులు నెగ్గారు. వారి మద్దతూ తమకేనని కాంగ్రెస్ పేర్కొంది. బీజేపీ 23 సీట్లకు పరిమితం కాగా మజ్లిస్, బీఎస్పీలకు ఒక్కో స్థానం దక్కాయి. వసైవీరార్ కార్పొరేషన్‌లో స్థానిక పార్టీ బహుజన్ వికాస్ అగాఢీ విజయం సాధించడం విశేషం. 115కు గాను ఆ పార్టీ ఏకంగా 71 స్థానాలను చేజిక్కించుకోగా బీజేపీ 43 సీట్లతో సరిపెట్టుకుంది. ఇక పర్భాణిలో 65 స్థానాలకు గాను శివసేన (యూబీటీ) 25, కాంగ్రెస్ 12 సీట్లలో నెగ్గాయి. బీజేపీకి 12, ఎన్సీపీ (అజిత్) వర్గానికి 11 సీట్లొచ్చాయి.

**'ధురంధర్' ఫడ్నవీస్!**

మహాయుతి కూటమికి పురపాలిక పోరులో బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన హీరోగా ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేరు మారుమోగిపోతోంది. 'మా గత రికార్డులన్నింటినీ తిరగరాస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లనూ కైవసం చేసుకోనున్నాం' అని ఎన్నికల ముందు చెప్పి మరీ ఫలితం సాధించి చూపించారాయన. తద్వారా రాష్ట్రంలో అట్టడుగు స్థాయి దాకా ప్రజల్లో తనపట్ల గట్టి ఆదరణ ఉందని నిరూపించుకున్నారు. ముఖ్యంగా ముంబైపై పట్టును ఎలాగైనా నిలుపుకునేందుకు ఠాక్రే సోదరులు ఉద్ధవ్, రాజ్ 20 ఏళ్ల వైరాన్ని గట్టుమీద పెట్టి ఒక్కటైనా ఫడ్నవీస్ వ్యూహాలు వారి ఆశలపై నీళ్లుజల్లాయి. ప్రచారంలో అంతటా తానై వ్యవహరించారు. దాదాపు అన్ని కార్పొరేషన్లలోనూ కలియదిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు. వయోజన ఓటర్లతో పాటు జెన్ జెడ్‌ను కూడా తన ప్రచార తీరుతో బాగా ఆకట్టుకున్నారు. అంతేగాక దక్షిణ భారతీయులను ముంబై నుంచి వెళ్లగొడతామన్న ఠాక్రేల హెచ్చరికల నడుమ, నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఆ ప్రాంతీయులను కూడా సీఎం తానున్నానంటూ అక్కున చేర్చుకున్నారు. ఆసియాలోనే అతి పెద్ద మురికివాడ అయిన ముంబై ధారావీ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు తలపెట్టిన ప్రాజెక్టుతో పాటు ముంబైవాసుల కోసం పలు పథకాలు ప్రకటించి ఆకట్టుకున్నారు. ఈ విజయంతో 54 ఏళ్ల ఫడ్నవీస్ మరాఠా రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా అవతరించినట్టేనని చెబుతున్నారు.

**అభివృద్ధికే ఓటేశారు: మోదీ**

న్యూఢిల్లీ: మహారాష్ట్ర మున్సిపల్ పోరులో బీజేపీ కూటమి విజయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వెలిబుచ్చారు. ఎన్డీఏ కూటమి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రజలు ఎంత సంతృప్తిగా ఉన్నారో చెప్పేందుకు ఈ విజయమే తార్కాణమని ఆయన అన్నారు. అత్యధిక కార్పొరేషన్లలో ఘనవిజయం కట్టబెట్టడం ద్వారా తమ పనితీరును వారు మరోసారి ఆశీర్వదించారన్నారు. 'థాంక్యూ మహారాష్ట్ర!' అంటూ ఎక్స్ పోస్టులో రాష్ట్ర ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫలితాల నేపథ్యంలో వారితో ఎన్డీఏ బంధం మరింత బలపడిందని అభిప్రాయపడ్డారు. "ఎన్డీఏకు ఇంతటి ఘనవిజయం సాధించిపెట్టిన కూటమి కార్యకర్తలను చూసి గర్విస్తున్నా. మీ అవిశ్రాంత శ్రమే ఇందుకు కారణం" అన్నారు.

**బీజేపీ ఓట్ల చోరీ: రాహుల్**

న్యూఢిల్లీ: ఎప్పట్లాగే మహారాష్ట్ర పురపాలికల ఎన్నికల్లో కూడా అధికార బీజేపీ కండబలంతో ఓట్ల చోరీకి పాల్పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటర్ల వేలిపై గుర్తు పెట్టేందుకు వాడిన మార్కర్ పెన్నుల్లో ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగానే నాసిరకం ఇంకు వాడిందని మరోసారి ఆరోపించారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరపనున్నట్టు ముంబై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించడం తెలిసిందే. రానున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో మార్కర్ పెన్నులు వాడబోమని కూడా ఎస్ఈసీ దినేశ్ వాగ్మారే పేర్కొన్నారు. 2011 నుంచీ రాష్ట్రంలో అన్ని స్థానిక ఎన్నికల్లోనూ మార్కర్లనే వాడుతున్నట్టు ఆయన గుర్తు చేశారు.

**గౌరీ లంకేశ్ హత్య కేసునిందితుని గెలుపు**

జల్నా: జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితుడైన శ్రీకాంత్ పనగార్కర్ పురపాలిక ఎన్నికల్లో విజయం సాధించాడు. జల్నా కార్పొరేషన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన అతడు 13వ వార్డు కార్పొరేటర్‌గా నెగ్గాడు. సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన రావ్‌సాహెబ్ ధోబ్లేపై స్వల్ప మెజారిటీతో గెలుపొందాడు. లంకేశ్ 2017లో దారుణ హత్యకు గురవడం తెలిసిందే. ఆమెను బెంగళూరు నివాసం బయటే దారుణంగా కాల్చి చంపారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీకాంత్‌ను 2018 ఆగస్టులో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అదుపులోకి తీసుకుంది. 2024లో అతను బెయిల్‌పై బయటికొచ్చాడు.

**మజ్లిస్‌కు 114 స్థానాలు**

మహారాష్ట్ర పుర పోరులో ఆలిండియా మజ్లిస్ ఈ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) 114 కార్పొరేటర్ స్థానాలు గెలుచుకుంది. ఛత్రపతి శంభాజీనగర్‌లో అత్యధికంగా 33 సీట్లు నెగ్గడం విశేషం. మాలెగావ్ (21), అమరావతి (15), నాందేడ్ (13), ధులే (10) కార్పొరేషన్లలో పార్టీ రెండంకెల స్కోరు దాటింది. బీఎంసీలో కూడా ఖాతా తెరిచింది. 2017 నాటి కార్పొరేషన్ ఎన్నికల్లో మజ్లిస్ 80 స్థానాలు నెగ్గింది.

**చతికిలపడ్డ శివసేన**


శివసేన. మహారాష్ట్రలో ఈ పేరే ఓ సంచలనం. ముంబైలో శివసేన తిరుగులేని శక్తి. వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే రోజుల నుంచీ నగరంలో ఆ పార్టీ హవాయే సాగుతూ వచ్చింది. కొన్నేళ్లుగా కొడిగడుతూ వచ్చిన ఆ ప్రభ తాజా బీఎంసీ ఎన్నికల ఫలితాలతో దాదాపుగా పరిసమాప్తమైనట్టేనని పరిశీలకులు భావిస్తున్నారు. మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి ఇక తెర పడ్డట్టేనని చెబుతున్నారు. ఉద్ధవ్ ఠాక్రే అధికార యావే ఇందుకు కారణమని, ఆయన అత్యాశ కారణంగా చిట్టచివరి దుర్గమైన ముంబై కూడా శాశ్వతంగా పార్టీ చేజారిందని ఆయన వర్గీయులే వాపోతున్న పరిస్థితి. ముంబైపై పట్టును సవతి సోదరుడు రాజ్ ఠాక్రేతో ఉద్ధవ్ చేతులు కలిపినా లాభం లేకపోయింది.

## పార్టీ కార్యకర్తను చూసి గర్వపడుతున్నా



మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ స్పందించారు. పురపాలిక ఎన్నికల్లో బీజేపీ కూటమికి పట్టం కట్టినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మోదీ మాట్లాడుతూ "శక్తివంతమైన ప్రజలు ఎన్డీఏ ఎజెండాకు సుపరిపాలనకు పట్టం కట్టారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏతో ప్రజలు ఏవిధంగా భాగస్వామ్యమయ్యారో చూపుతున్నాయి. ప్రజలందరికీ నా ధన్యవాదాలు" అని మోదీ తెలిపారు. అదే విధంగా మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన ప్రతి కార్యకర్తను చూసి తాను గర్వపడుతున్నానని మోదీ అన్నారు. మహాయుతి కూటమి రాబోయే రోజుల్లోనూ ఇదే విధమైన ట్రాక్ రికార్డును మెయింటెన్ చేస్తుందని ప్రతిపక్షాల అబద్ధాలను సమర్థవంతంగా తిప్పికొడుతుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ విజయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. మన్సిపల్ ఎన్నికల్లో ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. హిందుత్వ ఎప్పుడు తమ ఆత్మని, హిందుత్వాన్ని అభివృద్ధి నుండి ఎవరూ దూరం చేయలేరని ఫడ్నవీస్ అన్నారు. మహారాష్ట్రలో జరిగిన 29 మున్సిపల్ కార్పొరేషన్ స్థానాలలో 25చోట్ల మహాయుతి కూటమి మేయర్ స్థానాన్ని ఏర్పాటు చేయచోతుందని సీఎం ఫడ్నవీస్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మహాయుతీ కూటమి దూసుకపోతుంది. ముంబైతో సహ 19 కార్పోరేషన్‌లలో స్పష్టమైన అధిక్యాన్ని కనబరుస్తోంది.

## ప్రజలకు జవాబుదారీగా ఉన్నంత కాలం వ్యవస్థలు బలంగా ఉంటాయి





దిల్లీ

ప్రజాస్వామ్య వ్యవస్థలు పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా ఉన్నంతకాలం బలంగా ఉంటాయని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పేర్కొన్నారు. సంవిదాన్ సదన్ వేదికగా మూడురోజులపాటు జరిగిన 28వ కామన్‌వెల్త్ దేశాల స్పీకర్లు, సభాపతుల సదస్సు ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "వ్యవస్థలు తాము తీసుకొనే నిర్ణయాలను ప్రజలకు బహిర్గతంచేయడం పారదర్శకత కిందికి వస్తుంది. సమ్మిళితత్వం ప్రతి గొంతుకూ భరోసా కల్పిస్తుంది. అణగారిన వర్గాల గొంతును విని, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి మాటకు గౌరవమిచ్చినప్పుడు వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది. 56 ఏళ్ల క్రితం పురుడుపోసుకున్న కామన్‌వెల్త్ స్పీకర్లు, సభాపతుల సదస్సు ద్వారా ప్రజాస్వామ్య దేశాల చట్టసభలకు నేతృత్వం వహిస్తున్న సభాపతులు పార్లమెంటు సామర్థ్యాలు, స్పందించేగుణాన్ని మెరుగుపరుచుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై పరస్పరం చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి వీలుపడుతోంది. ఇప్పుడు జరిగిన 28వ సదస్సు ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లింది. పార్లమెంటులో కృత్రిమ మేథ వినియోగం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, ఎన్నికలకు అతీతంగా చట్టసభల పనితీరులో ప్రజల భాగస్వామ్యం, పార్లమెంటు సభ్యులు, సిబ్బంది ఆరోగ్యం అన్న అంశాలపై ఈ సదస్సులో చర్చించడం మంచి పరిణామం. ప్రస్తుత సంక్లిష్టపరిస్థితుల్లో పోషించాల్సిన పాత్ర, నిర్వర్తించాల్సిన బాధ్యతల విషయంలో సభాపతులకు మరింత స్పష్టత వచ్చింది. ఈ సదస్సు సందర్భంగా నిర్వహించిన ద్వైపాక్షిక సమావేశాలు, అనధికారిక సంభాషణలు కామన్‌వెల్త్‌సభ్య దేశాల మధ్య మరింత బంధాన్ని, అవగాహనను పెంచాయి" అని ఓం బిర్లా పేర్కొన్నారు.


## స్టార్టప్‌లలో నాయకత్వ స్థానానికి ఎదగాలి

న్యూఢిల్లీ

దేశంలో స్టార్టప్ కంపెనీలు, ఆవి చేసే నవీన ఆవిష్కరణలపై సంపూర్ణ విశ్వాసం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో మనం ముందంజలో ఉండాలని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో 'స్టార్టప్ ఇండియా' సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయే పదేళ్లలో నూతన స్టార్టప్ ఆవిష్కరణలు, సాంకేతికతకు మనమే సారథ్యం వహించేలా ఎదగాలని పేర్కొన్నారు. నూతన ఆలోచనలు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, అదే సమయంలో నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలని స్టార్టప్ కంపెనీలను కోరారు. ముఖ్యంగా తయారీ, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈనాటి పరిశోధనే రేపటి మేధో సంపత్తి అవుతుందన్నారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవ్వడానికి, నిధులు అందజేయడానికి తమ ప్రభుత్వం పలు పథకాలు తీసుకొచ్చినట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. కాలం చెల్లించిన నిబంధనలు తొలగించామని అన్నారు. స్టార్టప్‌ల ప్రతినిధులతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్టార్టప్ ఇండియా మిషన్ ఒక విప్లవాత్మకమైన ముందడుగుగా అభివర్ణించారు. మన దేశంలో 2014లో కేవలం నాలుగు స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలకు చేరిందని హర్షం వ్యక్తంచేశారు. 125 యాక్టివ్ యూనికార్న్ కంపెనీలు ఉన్నాయని తెలియజేశారు. ప్రపంచంలో మూడోఅతిపెద్ద స్టార్టప్‌ల వ్యవస్థ మన దేశంలోనే ఉందన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇలాంటి కంపెనీలు ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. 45 శాతం స్టార్టప్ కంపెనీల్లో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉండడం సంతోషం కలిగిస్తోందని ఉద్ఘాటించారు.

# ప్రధాని కార్యక్రమానికి వేదిక ఇచ్చేదే లేదు: తేల్చిచెప్పిన కేరళ సర్కారు?

తిరువనంతపురం





ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే ఓ కార్యక్రమానికి వేదికను ఇచ్చేదే లేదని కేరళలోని పినరయి విజయన్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ నెల 23న ప్రధాని మోదీ పలు రైల్వే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి తిరువనంతపురం రానున్నారు. దీంతో.. ఆయన కోసం ఓ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ భావించింది. ఈ క్రమంలో తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియం అనువైనదిగా భావించింది. ఆ మేరకు కేరళ సర్కారుకు ఓ లేఖ రాసింది. రైల్వే శాఖ అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించింది. గణతంత్ర దినోత్సవాల నేపథ్యంలో ఆ స్టేడియాన్ని ప్రధాని కార్యక్రమానికి ఇచ్చేదేలేదని స్పష్టం చేసింది. "అదేంటి? గణతంత్ర వేడుకలకు మూడ్రోజుల సమయం ఉంటుంది కదా?" అని రైల్వే అధికారులు ప్రశ్నించగా.. రిహార్సల్స్ ఉంటాయని పేర్కొంది. దాంతో చేసేది లేక.. రైల్వే అధికారులు వెనుదిరిగారు. కేరళ సర్కారు నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్న రాష్ట్ర బీజేపీ నేతలు.. పుతారికండం మైదానంలో ప్రధాని సభను ఏర్పాటు చేస్తామని వివరించారు. అటు రైల్వే అధికారులు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టిపెట్టారు. గ్రీన్‌ఫీల్డ్ స్టేడియాన్ని పరిశీలించినా.. అక్కడ క్రికెట్ మ్యాచ్‌లు షెడ్యూల్ అయ్యి ఉండడంతో బీజేపీ సూచించిన పుతారిఖండం మైదానానికి ఓకే చెప్పారు. నిజానికి సెంట్రల్ స్టేడియం అయితే.. ఎస్పీజీ భద్రత అనుమతులు సులభమవుతాయి. మిగతా ప్రాంతాల్లో ప్రధాని కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. కాస్త ఇబ్బందికర పరిణామాలుంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ట్రంప్‌కు నోబెల్ బహుమతి బహూకరించిన మచాడో

న్యూఢిల్లీ

2024 ఎన్నికల్లో తాను గెలిచానని, అయితే నిలకస్ మదురో ఆ ఫలితాలను వెల్లడించలేదని మారియా కొరినా మాచాడో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తెలిపారు. తన నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్‌నకు ఇచ్చారుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం నాడు వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు, నోబెల్ శాంతి బహుమతి విజేత మరియా కొరినా మచాడోను కలిశారు. వైట్‌హౌస్‌లో ఈ భేటీ సందర్భంగా మచాడో అమెరికా అధినేత ట్రంప్‌నకు తన నోబెల్ శాంతి బహుమతిని బహూకరించారు. వైట్ హౌస్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. అయితే ఇది ట్రంప్ వైఖరిలో పెద్ద మార్పుగా పరిగణించకూడదని కూడా స్పష్టం చేసింది.వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెనిజులా ప్రజల కోసం 'ధైర్యవంతురాలు, బలమైన స్వరంగా' ప్రతిపక్ష నాయకురాలు మచాడోను అభివర్ణించారు. అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ సమావేశం పట్ల సానుకూలంగా ఉన్నారని ఆమె అన్నారు. అయితే, ట్రంప్ ఇప్పుడు మచాడోను వెనిజులా నాయకురాలిగా భావిస్తున్నారా అని అడిగినప్పుడు, ట్రంప్ నిర్ణయం ఇప్పటికీ ఒకటేనని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మచాడోకు దేశంలో తగినంత మద్దతు లేదని ట్రంప్ భావిస్తున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో వెనిజులాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని డొనాల్ట్ ట్రంప్ కోరుకుంటున్నారని లెవిట్ చెప్పారు. అయితే, ఈ ఎన్నికలు ఎప్పుడు జరగవచ్చో ఆమె చెప్పలేదు. ట్రంప్‌తో సమావేశం తర్వాత మచాడో మీడియాకు మాట్లాడుతూ.. ట్రంప్‌నకు తన నోబెల్ శాంతి బహుమతిని అందజేసినట్లు చెప్పారు. దీనిని 'మా స్వాతంత్ర్యానికి ఆయన ప్రత్యేక మద్దతుకు గుర్తింపు' అని మచాడో పేర్కొన్నారు.వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చిన తరువాత మచాడో బయట నిల్చుని ఉన్న తన మద్దతుదారులను కలిశారు. 'మేము అధ్యక్షుడు ట్రంప్‌ను నమ్మవచ్చు.' దీనిపై ఆమె మద్దతుదారులు 'థాంక్యూ ట్రంప్' అని నినాదాలు చేశారు.ఈ సమావేశం రెండు వారాల కిందట అమెరికా సైన్యం వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను రాజధాని కారకాస్ నివాసం నుండి అరెస్ట్ చేసి న్యూయార్క్‌కు తరలించిన తరువాత జరిగింది. మదురో, ఆయన భార్యపై డ్రగ్స్ అక్రమ రవాణా ఆరోపణలు ఉన్నాయి. మచాడో కూటమి 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లు పేర్కొంది. కానీ అధ్యక్షుడు మదురో ఫలితాలను అంగీకరించడానికి నిరాకరించారు.ట్రంప్ మచాడోను కలిసినప్పటికీ, గతంలో ఆమె నాయకత్వ సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తారని తెలిసిందే. ప్రస్తుత తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌తో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. రోడ్రిగ్జ్ మాజీ ఉపాధ్యక్షురాలు, ప్రస్తుతం ప్రభుత్వ పాలన చూసుకుంటున్నారు.అమెరికా ప్రస్తుతం వెనిజులా చమురు రంగంపై ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల నిషేధిత చమురు ట్యాంకర్ సైతం స్వాధీనం చేసుకున్నారు. రోడ్రిగ్జ్ తాత్కాలిక ప్రభుత్వం అమెరికాతో సహకరిస్తుందని అమెరికా అధికారులు అంటున్నారు.

## సంపాదకీయం

# ఇకనైనా బిసిల ప్రాతినిధ్యం పెరిగేనా?

పట్టణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మరో నిర్ణాయక దశను దాటింది. ఓటరు జాబితా తుదిరూపు దాల్చిన తర్వాత తాజాగా మున్సిపల్ శాఖ రిజర్వేషన్లను పూర్తిగా ఖరారు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలు ఎన్నికల వాతావరణంలోకి ప్రవేశించాయి. రాష్ట్రంలో ఉన్న 131 పట్టణ స్థానిక సంస్థలు? 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలు?అన్నింటికీ మేయర్, చైర్పర్సన్, కార్పొరేటర్, కౌన్సిలర్ స్థాయిల్లో రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ నిర్ణయాలు కేవలం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియగానే కాకుండా, రాబోయే రాజకీయ సమీకరణలకు దిశానిర్దేశం చేసే అంశంగా మారాయి. ముఖ్యంగా బీసీలకు 31 శాతం రిజర్వేషన్ అమలు, మహిళలకు పెద్ద ఎత్తున చైర్పర్సన్, మేయర్ స్థానాల కేటాయింపు, 'డెడికేటెడ్ కమిషన్' నివేదిక ఆధారంగా సంఖ్యల నిర్ణయం?ఈ మూడు అంశాలు ఈ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా మార్చాయి. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో గత అనుభవాలను పరిశీలిస్తే, రిజర్వేషన్ల అంశమే అత్యంత వివాదాస్పదంగా మారిన సందర్భాలు అనేకం. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాల జోక్యం కారణంగా గతంలో ఎన్నికలు వాయిదా పడిన పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ప్రభుత్వం ప్రత్యేకంగా 'డెడికేటెడ్ కమిషన్'ను ఏర్పాటు చేసి, జనాభా గణాంకాలు, సామాజిక?ఆర్థిక పరిస్థితులు, పట్టణ ప్రాంతాల్లో వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయించింది. ఆ నివేదిక ఆధారంగా బీసీలకు 31 శాతం రిజర్వేషన్ ఖరారు చేయడం ద్వారా ప్రభుత్వం ఒకవైపు సామాజిక న్యాయాన్ని ప్రతిపాదిస్తూనే, మరోవైపు న్యాయపరమైన అడ్డంకులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు స్పష్టమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉందన్న విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ నిర్ణయం ఆ అసమతుల్యతను సరిచేసే దిశగా కీలక అడుగుగా భావించబడుతోంది. మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలుస్తోంది. మొత్తం మున్సిపాలిటీల్లో 60 చైర్పర్సన్ స్థానాలు, కార్పొరేషన్లలో 5 మేయర్ స్థానాలు మహిళలకు కేటాయించ బడటం పట్టణ పాలనలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా చూడాలి. ఇప్పటికే గ్రామీణ స్థాయిలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళా రిజర్వేషన్లు విస్తృత ప్రభావం చూపిన నేపథ్యం ఉంది. అదే తరహాలో పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా ప్రాతినిధ్యం పెరగడం వల్ల పాలనలో కొత్త దృక్పథం, ప్రజా సంబంధాలపై ఎక్కువ శ్రద్ధ, సామాజిక సమస్యల పట్ల సున్నితత్వం పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, మరోవైపు కుటుంబ రాజకీయాలు, ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా అధికారాన్ని వినియోగించే పరిస్థితులు కొనసాగు తాయన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయినప్పటికీ, దీర్ఘకాలికంగా చూస్తే మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందన్న వాదనకు ఈ నిర్ణయాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. జీహెచ్ఎంసీ సహా అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఫైనల్ కావడం వల్ల ఇప్పుడు రాజకీయ దృష్టి పూర్తిగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపైకి మళ్లింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడూ రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా భావించ బడతాయి. హైదరాబాద్ నగరం రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక కేంద్రంగా ఉండటం వల్ల ఇక్కడి ఫలితాలు మిగతా ప్రాంతాలపై ప్రభావం చూపుతాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఈసారి కూడా అదే స్థాయిలో ఆసక్తి నెలకొంది. గ్రేటర్ వరంగల్, ఖమ్మం, సిద్దిపేట వంటి కార్పొరేషన్లలోనూ పట్టణ మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు, యువత ఓటింగ్ తీరు కీలకంగా మారనుంది. ప్రభుత్వం ఆరు గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ఎన్నికల నిర్వహణపై తన సంకల్పాన్ని స్పష్టంగా చాటింది. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు కలెక్టర్లకు, మున్సిపల్ అధికారులకు పంపించడంతో క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు వేగవంత మయ్యాయి. కేబినెట్ భేటీ అనంతరం ఎవరికీ ఏ స్థానం అన్న స్పష్టత రావడంతో ఆశావహుల్లో కదలిక మొదలైంది. ఒకే పార్టీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్న పరిస్థితి అనేక చోట్ల కనిపిస్తోంది. ముఖ్యంగా బీసీ, మహిళా రిజర్వేషన్ వచ్చిన స్థానాల్లో పోటీ తీవ్రంగా మారే సూచనలు ఉన్నాయి. ఇది పార్టీలకు అంతర్గత అసంతృప్తులను ఎదుర్కొనే పరిస్థితిని కూడా తెచ్చిపెట్టవచ్చు. ప్రభుత్వ వ్యూహాన్ని గమనిస్తే, ఈ ఎన్నికలను ఒక రకంగా ప్రజాభిప్రాయ సేకరణగా మలచు కోవాలన్న ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. బీసీ రిజర్వేషన్ ద్వారా సామాజిక న్యాయాన్ని, మహిళా రిజర్వేషన్ల ద్వారా ప్రగతిశీల పాలనను ప్రతిబింబించేలా ప్రభుత్వం తన వాదనను నిర్మిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు ఓటర్లను ఎంతవరకు ఆకర్షిస్తాయన్నది ఫలితాల్లో తేలనుంది. మరోవైపు ప్రతిపక్షాలు ఈ ఎన్నికలను ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేసే అవకాశంగా చూస్తున్నాయి. పట్టణాల్లో పెరిగిన జీవన వ్యయం, ఇంధన ధరలు, ఆస్తి పన్నులు, ట్రాఫిక్ సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలను ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రాలుగా చేసుకోవాలని భావిస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియలో కొన్ని చోట్ల అసమతుల్యత ఉందన్న ఆరోపణలు, వార్డు పునర్విభజనలో రాజకీయ లాభనష్టాల కోణం ఉందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి ఓటర్లు అభివృద్ధి, పారదర్శకత, స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యంగా చూస్తారని ప్రతిపక్షాలు అంచనా వేస్తున్నాయి. గణాంకాల పరంగా చూస్తే, 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 31 శాతం రిజర్వేషన్ అమలవడం వల్ల వేలాది మంది కొత్త నాయకులు రాజకీయ రంగ ప్రవేశం చేసే అవకాశం ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లతో కలిపి మొత్తం పట్టణ స్థానిక సంస్థల పాలనలో విస్తృత సామాజిక ప్రాతినిధ్యం కనిపించనుంది. ఇది స్థానిక సమస్యల పరిష్కారంలో విభిన్న వర్గాల స్వరాలు వినిపించే అవకాశాన్ని పెంచుతుంది. అయితే, అదే సమయంలో అనుభవం లేని నాయకత్వం వల్ల పరిపాలనా సామర్థ్యం తగ్గుతుందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. దీనికి సమాధానం ఎన్నికల అనంతరం పాలనలోనే తేలనుంది. వచ్చే నెల రెండో వారంలోపే ఎన్నికలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో షెడ్యూల్ ఖరారు కావడంతో ప్రచారం మరింత ఉధృతం కానుంది. తక్కువ సమయంలో ఓటర్లను చేరుకోవడానికి పార్టీలన్నీ సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్రచారం, వార్డు స్థాయి సమావేశాలపై ఎక్కువగా ఆధారపడ నున్నాయి. యువత ఓటింగ్ శాతం పెరిగే అవకాశముండటంతో వారి సమస్యలు, ఆశలు కూడా ప్రచారంలో ప్రధాన అంశాలుగా మారతాయి. పట్టణ ఓటర్లు కేవలం పార్టీ అనుబంధంతో కాకుండా, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే పరిస్థితి పెరుగుతోంది. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఇది సామాజిక న్యాయం, మహిళా సాధికారత, పట్టణ పాలనలో సమగ్రత అనే మూడు మూల స్తంభాలపై ఆధారపడి ముందుకు సాగుతున్న ప్రక్రియగా చూడాలి. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలనకే పరిమితం కాకుండా, రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే సూచనలు ఉన్నాయి. పట్టణ ఓటర్లు ఇచ్చే తీర్పు రాష్ట్ర రాజకీయ దిశను ఎంతవరకు మార్చగలదన్నది త్వరలో తేలనుంది. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలే పునాది అన్న భావనను మరోసారి గుర్తుచేస్తూ, ఈ మున్సిపల్ ఎన్నికలు ఒక కీలక అధ్యాయంగా చరిత్రలో నమోదు కానున్నాయి.

# జీహెచ్ఎంసీ పునర్విభజన: భిన్నవాదాలు




హైదరాబాద్ నగరం భారతదేశ పట్టణ వికాస చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. రాజ్యాంగానంతర కాలంలో ఒక ప్రాంతీయ రాజధానిగా ప్రారంభమైన ఈ నగరం, కాలక్రమేణా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మెట్రోపాలిటన్ నగరంగా రూపాంతరం చెందింది. జనాభా విస్తరణ, వలసల పెరుగుదల, సమాచార సాంకేతిక రంగ విప్లవం, రియల్ ఎస్టేట్ అభివృద్ధి వంటి అంశాలు హైదరాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చేశాయి. ఈ విస్తరణతో పాటు నగర పాలన ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన లేదా డీలిమిటేషన్ అంశం కేవలం పరిపాలనా చర్యగా కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ నాణ్యతను నిర్ణయించే కీలక అంశంగా మారింది. హైదరాబాద్ మున్సిపల్ పాలన చరిత్రను పరిశీలిస్తే, 1955లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌గా ఏర్పడినప్పటి నుంచి నగరం అనేక దశల్లో విస్తరించింది. అప్పట్లో నగర విస్తీర్ణం సుమారు 175 చదరపు కిలోమీటర్లు కాగా, జనాభా 12 నుంచి 15 లక్షల మధ్యే ఉండేది. పరిమిత పరిధిలో పరిపాలన సాగిన ఆ దశలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నగర సమస్యలపై పట్టు ఉండేది. కానీ 1990ల తరువాత హైదరాబాద్ ఐటీ హబ్‌గా ఎదగడం ప్రారంభమైనప్పటి నుంచి నగర ముఖచిత్రం వేగంగా మారింది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ వంటి ప్రాంతాలు ప్రపంచ స్థాయి కార్పొరేట్ కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. ఈ వేగవంతమైన విస్తరణకు పరిపాలనా రూపం కల్పించాల్సిన అవసరంతో 2007లో అప్పటి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చుట్టుపక్కల ఉన్న 12 మున్సిపాలిటీలు, 8 గ్రామ పంచాయతీలతో విలీనం చేసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఈ విలీనంతో నగర విస్తీర్ణం సుమారు 650 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. అప్పటి అంచనాల ప్రకారం జనాభా 75 లక్షలకు పైగా చేరింది. పట్టణ ప్రణాళికను సమగ్రంగా అమలు చేయడం, మౌలిక వసతుల అభివృద్ధిని ఒకే పాలనా పరిధిలో సమన్వయం చేయడం ఈ విలీనానికి ప్రధాన ఉద్దేశంగా ప్రకటించారు. అయితే, విస్తీర్ణం పెరిగిన కొద్దీ పరిపాలనా అసమానతలు కూడా స్పష్టమయ్యాయి. కొన్ని ప్రాంతాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందగా, మరికొన్ని ప్రాంతాలు మౌలిక వసతుల కొరతతోనే కొనసాగాయి. ఈ నేపథ్యంలో 2016లో జీహెచ్ఎంసీలో మరోసారి డీలిమిటేషన్ చేపట్టి, అప్పటివరకు ఉన్న 72 డివిజన్లను 150 వార్డులుగా విభజించారు. ఒక్కో వార్డుకు సగటున 40 నుంచి 50 వేల జనాభా ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఆ సమయంలో ఈ నిర్ణయం పరిపాలనా సమర్థతకు దోహదపడుతుందని భావించారు. కానీ గణాంకాలు చెబుతున్న వాస్తవం మరోలా ఉంది. 2011 జనగణన ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ జనాభా సుమారు 77 లక్షలు. అయితే పట్టణాభివృద్ధి శాఖ, నగర ప్రణాళిక సంస్థల తాజా అంచనాల ప్రకారం 2024?25 నాటికి ఈ సంఖ్య కోటిన్నరకు చేరింది. కొన్ని అంచనాల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు సగటున 800 నుంచి 1000 మంది వలస దారులు స్థిరపడు తున్నారు. ఐటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగావకాశాలే ఇందుకు ప్రధాన కారణం. ఈ వలసల ప్రభావంతో కొన్ని వార్డుల్లో జనాభా లక్ష నుంచి లక్షన్నర దాటింది. జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 30 వేల నుంచి 35 వేల వరకు ఉన్న ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో 2016 డీలిమిటేషన్ లక్ష్యాలు చాలావరకు నిర్వీర్య మయ్యాయి. ఒక్కో కార్పొరేటర్ పరిధిలో జనాభా విపరీతంగా పెరగడంతో ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పర్యవేక్షణ కష్టమైంది. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక అంశాలపై ఫిర్యాదులు పెరిగినా, వాటిని సమయానికి పరిష్కరించే సామర్థ్యం పరిమితమైంది. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండాలన్న మౌలిక సూత్రమే ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ పునర్విభజన లేదా తాజా డీలిమిటేషన్ అవసరం తెరపైకి వచ్చింది. డీలిమిటేషన్ అంటే కేవలం వార్డుల సంఖ్య పెంచడం కాదు. జనాభా సమతుల్యత, భౌగోళిక సౌలభ్యం, సామాజిక అనుసంధానం, రహదారి నెట్‌వర్క్, సహజ హద్దులు వంటి అంశాల ఆధారంగా పరిపాలనా సరిహద్దులను పునః రూపకల్పన చేయడం. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడం. డీలిమిటేషన్ ప్రయోజనాలు అనేకం. చిన్న వార్డులు ఏర్పడితే ప్రజా ప్రతినిధికి తన పరిధిలోని సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పగలుగుతారు. అధికార యంత్రాంగానికి కూడా పనిభారం సమంగా పంచ బడుతుంది. వార్డు స్థాయి కమిటీలు సమర్థంగా పనిచేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ కేటాయిం పులు కూడా అవసరాల ఆధారంగా సముచితంగా జరిగే వీలుం టుంది. ముఖ్యంగా పట్టణ పేదలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం పెరుగు తుంది. అయితే డీలిమిటేషన్‌కు లోపాలు కూడా ఉన్నాయి. హద్దుల పునర్విభజన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణం గా జరిగితే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. కొన్ని కాలనీలు సామాజికంగా ఒకటిగా ఉన్నప్పటికీ వేర్వేరు వార్డుల్లోకి చీలిపోవడం వల్ల సమస్యలు తలెత్తుతాయి. ప్రజలకు తమ కార్పొరేటర్ ఎవరో తెలియని పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అదనంగా, కొత్త వార్డుల ఏర్పాటుతో పరిపాల నా వ్యయాలు పెరుగుతాయి. సిబ్బంది నియామకాలు, కార్యాలయాలు, మౌలిక వసతుల ఏర్పాటు కోసం అదనపు ఖర్చు అవసరం అవుతుంది. ఈ అంశంపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. అధికార పార్టీల నేతలు డీలిమిటేషన్‌ను పరిపాలనా అవసరంగా చిత్రీకరిస్తూ, నగర అభివృద్ధికి ఇది తప్పనిసరి అంటున్నారు. పెరుగుతున్న జనా భాకు అనుగుణంగా పరిపాలనా యూనిట్లు మారాల్సిందేనని వారు వాదిస్తున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు డీలిమిటేషన్ వెనుక రాజకీయ లెక్కలున్నాయంటూ ఆరోపిస్తున్నాయి. వార్డుల హద్దుల మార్పుతో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమే దీనికి కారణమని వారు విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తమ బలాన్ని తగ్గించేలా హద్దులు మార్చుతున్నారన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. నగరానికి చెందిన కొంతమంది సీనియర్ రాజకీయ నేతలు మాత్రం డీలిమిటేషన్ అవసరమేనని అంగీకరిస్తూనే, దాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచిస్తున్నారు. జనాభా గణాంకాలు, భౌగోళిక అంశాలు, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా జరిగే పునర్విభజన నగర పాలనను మరింత గందరగోళానికి గురి చేస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలతో సంప్రదింపులు, అభ్యంతరాల స్వీకరణ, నిపుణుల సూచనలు వంటి ప్రక్రియలు లేకుండా డీలిమిటేషన్ చేస్తే న్యాయపరమైన వివాదాలు తప్పవని అభిప్రాయ పడుతున్నారు. జీహెచ్ఎంసీ పునర్విభజన అంశాన్ని విస్తృతంగా పరిశీలిస్తే, ఇది కేవలం స్థానిక సంస్థల ఎన్నికల వరకే పరిమితం కాదని స్పష్టమవుతుంది. నగర ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య బలోపేతం వంటి అంశాలతో ఇది ముడిపడి ఉంది. ప్రపంచంలోని ఇతర మెట్రో నగరాల అనుభవాలు చూస్తే, పరిపాలనా యూనిట్లను కాలానుగుణంగా సవరించుకుంటూ వెళ్లిన నగరాలే స్థిరమైన అభివృద్ధిని సాధించాయి. హైదరాబాద్ లాంటి వేగంగా విస్తరిస్తున్న నగరానికి డీలిమిటేషన్ ఒక అవసరం. కానీ అది ప్రజా హితం కేంద్రంగా, పారదర్శకంగా, శాస్త్రీయంగా జరగాలి. కేవలం సంఖ్యల మార్పుతో కాకుండా, డిజిటల్ గవర్నెన్స్, జియో-మ్యాపింగ్ ఆధారిత సేవలు, ప్రజల భాగస్వామ్యం వంటి సంస్కరణలతో అనుసంధానించి నప్పుడే పునర్విభజనకు అర్థం ఉంటుంది. లేకపోతే, హద్దులు మారినా సమస్యలు అదే స్థాయిలో కొనసాగుతాయి. మొత్తంగా చెప్పాలంటే, జీహెచ్ఎంసీ పునర్విభజన హైదరాబాద్ నగర భవిష్యత్తును నిర్దేశించే కీలక మలుపు. ఇది పరిపాలనా సమర్థతకు దోహద పడాలంటే రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా అమలు కావాలి. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగరానికి తగిన పరిపాలనా రూపాన్ని ఇవ్వడమే ఈ ప్రక్రియ యొక్క నిజమైన లక్ష్యంగా ఉండాలి. అప్పుడు మాత్రమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ నగరాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది.

# మేటి నటి శాంతకుమారి

తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామ చంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. ఎన్‌టి రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించి వందకు పైగా సినిమాల్లో నటించారు. శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చు కోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిండియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు. సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక - నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమాలలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట - గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్టపాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసుకొన్న తరువాతకూడ ఆమె నట జీవితం సాఫీగా కొన సాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు. శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు. శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్యనారాయణ మొదలైన వారు నటించారు. హను మంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంతకుమారికీ మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలచినట్లు "అబ్బి" అనే వారు. మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథానాయికగా నటించిన శాంతకుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్ధాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు. పద్మశ్రీ పిక్చర్స్, రాగిణి పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయోగించారు. జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), మరియు ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్ధంగి 'జయభేరి, ప్రేమ్‌నగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించడం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు. మాయాబజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937), భక్తజయదేవ (1938), శ్రీ వేంకటేశ్వర మహత్యం (1939), ధర్మపత్ని (1941), పార్వతీ కల్యాణం (1941), కృష్ణప్రేమ (1943) (రాధ పాత్ర), మాయా లోకం (1945), గుణసుందరి కథ (1949) (గుణసుందరి దేవి దుష్ట బుద్ధిగల అక్కగా), షావుకారు (1950), ధర్మదేవత (1952) (కాత్యాయిని పాత్ర), అర్ధాంగి (1955), సారంగధర (1957), జయభేరి (1959) (అన్నపూర్ణ పాత్ర), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) (వకుళ పాత్ర), సిరి సంపదలు (1962), ప్రేమించి చూడు (1965), ప్రాణమిత్రులు (1967), బంగారు పిచ్చుక (1968), అక్కాచెల్లెలు (1970) (జడ్జి రామచంద్రరావు తల్లి), ప్రేమనగర్ (1971), కొడుకు కోడలు (1972), సోగ్గాడు (1975), అందరూ బాగుండాలి (1976) తదితర చిత్రాలలో నటించారు. 1999వ సంవత్సరానికి గాను ఆమె 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను అందుకున్నారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా సినీ కళాకారులకు ఇచ్చే 'కళా నీరాజన' పురస్కారాన్ని కూడా ఆమె పొందారు. తెలుగు వెండి తెర బామ్మ 86 సంవత్సరాల వయస్సులో, సుదీర్ఘ అనారోగ్యంతో జనవరి 17, 2006 న స్వగృహంలో మృతి చెందారు.

# నల్ల జీలకర్రతో కీళ్లనొప్పులకు చెక్!

చలికాలంలో పెరిగే బరువును చూసి ఆందోళన చెందుతున్నారా? కీళ్లనొప్పులు వేధిస్తున్నాయా? అయితే మీ వంటగదిలోని నల్ల జీలకర్రను ఒకసారి నమ్మండి. పురాతన కాలం నుండి ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి బజ్జీలు, సమోసాలు వంటి వేయించిన ఆహార పదార్థాలు తినాలనిపిస్తుంది. అదే సమయంలో చలి వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలన్నింటికీ వంటగదిలో ఉండే నల్ల జీలకర్ర ఒక అద్భుతమైన పరిష్కారం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో వ్యాయామం తగ్గడం వల్ల శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. నల్ల జీలకర్ర శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది సహజంగా బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని నియంత్రించడానికి సహాయపడుతుంది. చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. నల్ల జీలకర్ర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. సాధారణంగా ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. నల్ల జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవడమే కాకుండా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. చలికాలంలో చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. నల్ల జీలకర్రలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి ఇందులోని యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. నల్ల జీలకర్రను దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అర టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటిలో లేదా తేనెతో కలిపి తీసుకోవచ్చు. మీరు తాగే టీలో కూడా చిటికెడు పొడిని కలుపుకోవచ్చు.



# గోల్డెన్ మిల్క్ రాత్రిపూట తాగితే..



గోల్డెన్ మిల్క్ శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించేందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. పసుపు పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, జ్వరం, దగ్గు తగ్గిపోతుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడం సహా జీర్ణక్రియ మెరుగు అవుతుంది. బంగారు పాలలో ఉండే పదార్థాలు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గోల్డెన్ మిల్క్ అంటే పాలలో పసుపు పొడి కలిపితే దాన్ని గోల్డెన్ మిల్క్ అని పిలుస్తారు. రాత్రివేళ పడుకునే ముందు గోల్డెన్ మిల్క్ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బాగా నిద్ర పడుతుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరానికి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ కర్కుమిన్ పుష్కలంగా లభిస్తుంది. గోల్డెన్ మిల్క్ శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించేందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. పసుపు పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, జ్వరం, దగ్గు తగ్గిపోతుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడం సహా జీర్ణక్రియ మెరుగు అవుతుంది.పసుపు పాలు తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, కడుపు నొప్పి, ఫ్లూ వంటి వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చిటికెడు పసుపు పొడితో కలిపిన పాలు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు పసుపు పాలు తాగడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. కొన్ని అధ్యయనాలు కూడా పసుపు పాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. బంగారు పాలు తాగడం వల్ల బాగా నిద్రపోవచ్చు. పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పసుపు పాలు తాగడం వల్ల బాగా నిద్రపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే లేదా రాత్రిపూట చాలాసార్లు మేల్కొంటే, పసుపు పాలు తాగడం వల్ల ఈ సమస్యలు తగ్గుతాయి. పసుపు పాలు అంతర్గత గాయాలు, మంటలను కూడా నయం చేస్తాయి. శరీరానికి విశ్రాంతినిస్తాయి. బంగారు పాలలో ఉండే పదార్థాలు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గరిష్ట ప్రయోజనాల కోసం, దీనిని అల్లం, దాల్చిన చెక్కతో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-6 గ్రాముల దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ షుగర్ స్థాయిలు 29శాతం తగ్గుతాయి. అదనంగా, దాల్చిన చెక్క ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. పసుపు పాలు తాగడం మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపు పాలు శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. దీర్ఘకాలిక మంట, జీవక్రియ సిండ్రోమ్, అల్జీమర్స్ వ్యాధి, గుండె జబ్బులతో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ బంగారు పాలను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. బంగారు పాలు మీ మెదడుకు కూడా మంచిది. కర్కుమిన్ మెదడు నుండి ఉత్పన్నమయ్యే న్యూరోట్రోఫిక్ కారకం (ఃఆఔఈ) స్థాయిలను పెంచుతుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

# షుగర్ ఫ్రీ బిస్కెట్లు సైతం డయాబెటిస్‌కు కారణమవుతాయా?



ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. దీనివల్ల ప్రజలు ఏమి తినాలి. ఏమి తినకూడదు అని ఆలోచిస్తున్నారు. ఈ సందిగ్ధతను సద్వినియోగం చేసుకుని, మార్కెట్ చక్కెర రహిత ఉత్పత్తులతో నిండిపోయింది. బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీం, స్వీట్లు ఇలా దాదాపు ప్రతిదీ చక్కెర రహితంగా లేబుల్స్ అందుబాటులోకి వచ్చాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా వీటిని సంకోచం లేకుండా తింటారు. వాటిలో చక్కెర లేనందున, తమ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా పెంచుకోగలరని ఆలోచిస్తారు? అయితే, "చక్కెర రహిత" అనే పదం తరచుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రజలు తరచుగా చక్కెర రహిత బిస్కెట్లను పూర్తిగా ఆరోగ్యకరమైనవిగా భావిస్తారు. ప్రతిరోజూ తినడం ప్రారంభిస్తారు. అయితే నిజం దీనికి విరుద్ధంగా ఉంటుందంటున్నారు వైద్యులు. చాలావరకు చక్కెర రహిత బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయడం జరుగుతుంది. వాటిలో తెల్ల చక్కెర లేకపోయినా, శుద్ధి చేసిన పిండి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. వాటిలో తరచుగా శుద్ధి చేసిన నూనెలు, ట్రాన్స్ ఫ్యాట్‌లు ఉంటాయి. ఇవి అనారోగ్యకరమైనవి. శుద్ధి చేసిన పిండిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర శాతం పెరుగుతుంది. అందుకే చక్కెర రహిత బిస్కెట్లను ప్రతిరోజూ పెద్ద పరిమాణంలో తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. మధుమేహం లేని వారు కూడా భవిష్యత్తులో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుకోవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు చక్కెర లేని బిస్కెట్లు తింటుంటే, అవి మంచిదని భావించి వాటిని అతిగా తినకూడదని అర్థం చేసుకోవడం ముఖ్యం. వైద్యులు మీ తీసుకోవడం రోజుకు ఒకటి లేదా రెండు బిస్కెట్లకు పరిమితం చేయాలని, అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ప్రతిరోజూ టీతో బిస్కెట్లు తినే అలవాటును మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చక్కెర లేని బిస్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు, లేబుల్‌ను తప్పకుండా చదవండి. బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయబడ్డాయా లేదా గోధుమలతో తయారు చేయబడ్డాయా అని తనిఖీ చేయండి. వాటిలో మంచి ఫైబర్ కంటెంట్ ఉండాలి. మాల్టోడెక్స్ట్రిన్ వంటి పదార్థాలను నివారించాలి. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుందంటున్నారు వైద్యులు. అలాగే, ఉపయోగించిన కృత్రిమ స్వీటెనర్ రకాన్ని తనిఖీ చేయండి. లేబుల్ అస్పష్టంగా ఉంటే లేదా అధిక రసాయనాలను కలిగి ఉంటే, అటువంటి బిస్కెట్లను నివారించడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తున్నాయా?

చాలా మందికి ఉదయం లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తుంటాయి. అందుకు కారణాలు ఉన్నాయి. ఇలా ఉదయం లేవగానే ఇలాంటి సమస్యలు తలెత్తుతుంటే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది.

చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ ః12, విటమిన్ ః6, విటమిన్ ః1, విటమిన్ ఇ, విటమిన్ ః9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ ః12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చంటున్నారు నిపుణులు. మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుందన్నారు.కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది. అతిగా మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు, చేతుల్లో జలదరింపు వంటి సమస్యలు తలెత్తుతాయి.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**ధర్మపురి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు.శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు.ఇటుక, కంకర,బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువు లోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ధర్మపురి పట్టణ కేంద్రంలోని పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్



ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.ధర్మపురి మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. ఓటర్లకుఅవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్,హౌసింగ్ డిఈ భాస్కర్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా

**జగిత్యాల :** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోధికుల సంరక్షణ చట్టం పై జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్లను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తోపాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసంతో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో



సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు బొబ్బటి కరుణ,కే.సత్యనారాయణ,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,ఉమ్మడి జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి మహిళా జేఏసీ అధ్యక్షులు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ, జిల్లా, డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌ను మల్కాజ్ గిరిలో కలిపేస్తారా

**హైదరాబాద్ :** సికింద్రాబాద్‌కు శతాబ్దాలుగా ఉన్న ప్రత్యేక చరిత్రను ఎవ్వరూ మరిచిపోలేరని మాజీ మంత్రి, సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన నార్త్ జోన్ ప్రాంతాలను తీసుకెళ్లి మల్కాజిగిరిలో కలిపేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సికింద్రాబాద్ అస్తిత్వానికే ప్రమాదంగా మారుతోందని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడాన్ని కప్పిపుచ్చుకో వడానికే సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటు న్నారని తలసాని విమర్శించారు. అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా తుగ్లక్ పాలనలా వ్యవహరించడం సరికాదని సూచించారు. సికింద్రాబాద్ పేరును మార్చేందుకు కూడా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ అనేది కేవలం ఒక ప్రాంతం మాత్రమే కాదని, ఇక్కడి ప్రజలకు అది ఒక భావోద్వేగమని చెప్పారు. తమ గుర్తింపు, అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన కీలక సమయంలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారుసికింద్రాబాద్ కార్పొరేషన్ జిల్లా ఏర్పాటు కోసం చేపడుతున్న శాంతియుత ర్యాలీని ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని



తలసాని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ర్యాలీకి అనుమతి ఇవ్వకపోతే, కోర్టును ఆశ్రయించి అనుమతి తీసుకుంటామని తెలిపారు.

**17న ర్యాలీ**

సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ఆనవాళ్లను తుడిచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ చరిత్రను, అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. 'బచావో సికింద్రాబాద్' పేరుతో ఈ నెల 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఈ ర్యాలీకి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను తిప్పికొట్టాలని ఈ సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా పాల్గొని ఈ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాగా, సికింద్రాబాద్ పేరును మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, కాబట్టి ఈ పేరును మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని వారు చెబుతున్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ముందుకు పోతోందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పేర్ల మార్పుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని వారు ఆరోపిస్తున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటిస్తే ప్రయాణం సురక్షితం

**పెద్దపల్లి :** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం సురక్షితం గా సాగించాలని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. ఇం దులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అరైవ్ ?.. అలై వ్ కార్యక్రమం నిర్వహిస్తుంద న్నారు. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనే నని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్



బెల్ట్ తప్పనిసరిగా ఉప యోగించాలని సూచించా రు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడు తూ డ్రైవింగ్ పరిపాటిగా మారిందన్నా రు. చిన్న చిన్న నియమాలు ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహ నాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయ డం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాల ను తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే నని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాల ని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ జె. లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి.

### సంయుక్త కిసాన్ మోర్చా నిరసన కార్యక్రమంలో

### ఎస్కే యం,టియు నాయకుల పిలుపు

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని జనవరి 16న నారాయణగూడ ఫ్లైఓవర్ దగ్గర జరిగిన నిరసన కార్యక్రమం లో సంయుక్త కిసాన్ మార్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్,పశ్య పద్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,ఆర్ వెంకట్రాములు, జక్కుల వెంకటయ్య, తుకారాం నాయక్,విజయ్ లు మాట్లాడుతూ... 4 లేబర్ కోడ్ లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం, విబి జి రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు పిలుపునిచ్చారు.విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని నల్ల జెండాలు ,నల్ల బ్యాడ్జీలతో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.గత 11 సం?రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే. మరో వైపున కార్పొరేట్లకు లక్షల కోట్లు దోచిపెడుతున్నది. మోడీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ. 18 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నది. అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికుల హక్కులను కాలరాసింది.29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చింది. కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోవడానికి ఆంక్షలు పెట్టడం, వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పద్ధతులు, కార్మికుల హక్కులు లేకుండా చస్తున్నది. పై 4 కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే రంగాన్ని ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన విధానాల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీ పై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యతక ఉండదు. జాతీయ విత్తన బిల్లు ద్వారా బిల్లు ద్వారా తెనాలి ఖండించే రైతాంగానికి విత్తనాలు పండించే రైతాంగానికి ఏ రకమైన ప్రయోజనం లేదు విత్తనాల రేట్లు గాని నష్టపోయిన సందర్భంగా పరిహారంగానే నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా కేంద్రమే తన ఇష్టానుసారంగా బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు."వికసిత్ భారత్– జి రామ్ జీ" చట్టాన్ని రద్దు చేయాలివామపక్షాల పోరాట ఫలితంగా "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం –2005ళీ రూపొందింది. రాష్ట్రాల వాటాని పెంచి కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకొని మహాత్మా గాంధీ పేరునే తొలగించడం దుర్మార్గమని అన్నారు.

## సొంత గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వీరంగం

**ఉప సర్పంచ్ బేగరి రాజు పై దాడి చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుచరులు**

**సర్పంచ్ ఎలక్షన్లో సొంత గ్రామంలో తను నిలబెట్టిన అభ్యర్థి ఓటమి జీర్ణించుకోలేక ఇవన్నీ చేస్తున్నాడని బాధితులు ఆరోపణ**

**తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు చించివేత**

**చేవెళ్ల :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామంలో ఆయన నిలబెట్టిన అభ్యర్థి రవీందర్ రెడ్డి పైన అనంతరాములు అనే వ్యక్తి భారీ మెజారిటీతో గెలవడం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. గెలిచిన వ్యక్తి ఇటీవల చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్సీ యాదిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అప్పటినుండి సర్పంచ్ అనంతరాములు మరియు ఉప సర్పంచ్ బేగరు రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తల పైన అనునిత్యం ఏదో ఒక విధంగా రెచ్చగొడుతూ వారితో గొడవ పడుతూ గ్రామంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా చింతల్ పేట్ గ్రామంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు వేయించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని బ్యానర్లను ఎమ్మెల్యే దగ్గరుండి చించి వేశారు. ఉప సర్పంచ్ బేగరు రాజుకు ఫోన్ చేసి లంజాకొడక అనిసంబోధిస్తూ ఇష్టం వచ్చినట్లు పెట్టి ఎక్కడున్నా ఉన్న దగ్గర రావాలని చెప్పేసి పిలిపించుకున్నారు. తరువాత ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అందరు కలిసి ఉప సర్పంచ్ రాజు పైన అదే విధంగా సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన దాడి చేసారు. రు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తీ ఇలాంటి చిల్లర పనులు చేయడం చాలా సిగ్గు చేటు అని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

## హాట్ బెలూన్ ఫెస్ట్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రంగురంగుల 'హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివెల్' ప్రారంభమైంది. శుక్రవారం మొదలైన ఈ వేడుక ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరగనుంది. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఉత్సవాలను ప్రారంభించారుమంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్‌లో విహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆకాశంలో గంటన్నర పాటు సుమారు 13 కిలోమీటర్లు ప్రయాణించారు. మంత్రి ప్రయాణించిన హాట్ ఎయిర్ బెలూన్ గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమై అప్పాజీగూడ శివారులో దిగింది. హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణించడం ఒక చిరస్మరణీయ అనుభవమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ ద్వారా రాష్ట్ర పర్యాటక శాఖ ఒక సరికొత్త అధ్యయనానికి నాంది పలికిందని ఆయన అన్నారు. ఉదయం 18 హాట్ ఎయిర్ బెలూన్లలో దాదాపు 40 మంది ప్రయాణించారు.హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్, డ్రోన్ ఫెస్ట్, కైట్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలతో పర్యాటక శాఖ ప్రజలను ఆకట్టుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంస్కృతి, సాంకేతికతల కలయికతో పర్యాటక శాఖ ముందుకు వెళ్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ హాట్ బెలూన్‌లో 45 నిమిషాల నుంచి ఒక గంట వరకు ప్రయాణం ఉంటుందని, వాతావరణ పరిస్థితులను బట్టి 8 నుంచి 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. హాట్ ఎయిర్ బెలూన్‌లో ఒక్కో రైడ్‌కు రూ.2,000 ఉంటుందని వారు వెల్లడించారు. వాతావరణ పరిస్థితులను బట్టి జనవరి 17, 18 తేదీలలో వేదికలను ఖరారు చేస్తామని అన్నారు. ఈ రోజు సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రైడ్ ఉంటుందని అధికారులు తెలిపారు.

## టీఎస్ ఐపాస్‌కు నీతిఅయోగ్‌కు ప్రశంస

**హైదరాబాద్ :** తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన టీఎస్ ఐపాస్ విధానం దేశంలోనే అత్యుత్తమమైనదని సాక్షాత్తు నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో ప్రశంసించడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి, కేసీఆర్ దార్శనికతకు ఈ గుర్తింపే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే దేశానికే పారిశ్రామిక దిక్సూచిగా మార్చడంలో టీఎస్ ఐపాస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ప్రభుత్వ సంస్థే చెప్పడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు.పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులను తొలగించి, సింగిల్ విండో విధానంలో కేవలం 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చేలా టీఎస్ ఐపాస్‌ను రూపొందించామని కేటీఆర్ గుర్తుచేశారు. అవినీతికి ఏమాత్రం తావులేని అత్యంత పారదర్శకమైన ఈ విధానాన్ని పదేళ్లపాటు చిత్తశుద్ధితో అమలు చేయడం వల్లే అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. ఈ విధానం ద్వారా భారీ పరిశ్రమలతో పాటు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఓఓఇ) విభాగంలో రూ. 2.6 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గౌరవప్రదమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమని వ్యాఖ్యానించారు.గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, టీ–హబ్ వంటి వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లే, ఇప్పుడు టీఎస్ ఐపాస్‌కు కూడా లభించిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి చిన్న పరిశ్రమల వరకు తెలంగాణ వైపు చూసేలా పెట్టుబడిదారుల్లో ఈ విధానం కొండంత విశ్వాసాన్ని నింపిందన్నారు. "ఇకనైనా కేసీఆర్ గారి ఆనవాళ్లు చెరిపేస్తామనే భ్రమల్లో బతికే అరాచక శక్తులు బుద్ధి తెచ్చుకుంటే మంచిది" అని పరోక్షంగా ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణ మోడల్ ఆచరణీయమని నీతి ఆయోగ్ చెప్పిన తర్వాత కూడా విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.

# బిజినెస్

# వాకీ టాకీ విక్రయాలు..
# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోకు జరిమానా

చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 ఓఊళి బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు అఖిలం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.



## అదరగొట్టిన యూనియన్ బ్యాంక్ ఫలితాలు



ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో రూ.5,017 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.4,604 కోట్ల లాభాలతో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో సంస్థ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 1 శాతం పెరిగి రూ.9.328 కోట్లుగా నమోదయ్యింది. 2025 డిసెంబర్ త్రైమాసికంలో యూనియన్ బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 79 బేసిస్ పాయింట్లు తగ్గి 3.06 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 31 బేసిస్ పాయింట్లు తగ్గి 0.51 శాతానికి పరిమితమయ్యాయి. బ్యాంక్ మొత్తం వ్యాపారం 5.04 శాతం పెరిగ్గా.. స్థూల అడ్వాన్సుల్లోనూ 7.13 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మొత్తం డిపాజిట్లు 3.36 శాతం పెరిగాయి. 2025 డిసెంబర్ 31 నాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.22,39,740 కోట్లకు చేరింది. ఆ బ్యాంక్ గ్లోబల్ డిపాజిట్లు 3.36 శాతం పెరిగి రూ.12,22,856 కోట్లుగా నమోదయ్యాయి. ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బుధవారం బిఎస్ఇలో యూనియన్ బ్యాంక్ బ్యాంక్ షేర్ ఓ దశలో రూ.180ని తాకింది. తుదకు 7.7 శాతం లాభంతో రూ.178.8 వద్ద ముగిసింది. 2023 మార్చి తర్వాత ఒక్క పూటలో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. గడిచిన ఏడాది కాలంలో యూనియన్ బ్యాంక్ షేర్ 70 శాతం లాభాలను అందించింది.

## విదేశీ వాణిజ్యంలో చైనా రికార్డ్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతేడాది చైనా వాణిజ్యంపై అనేక ఆంక్షలు పెట్టడంతో పాటుగా భారీగా టారిఫ్‌లను పెంచినప్పటికీ రికార్డ్ విదేశీ వాణిజ్యాన్ని నమోదు చేసింది. 2025లో చైనా వస్తువుల విదేశీ వాణిజ్యం ఏడాది ప్రాతిపదికన 3.8 శాతం పెరిగి 45.47 ట్రిలియన్ యువాన్లకు (6.51 ట్రిలియన్ డాలర్ల) చేరుకుంది. ఇది సరికొత్త రికార్డును సృష్టించడమే కాకుండా, బలమైన వాణిజ్యానికి నిదర్శనమని చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ వెల్లడించింది. గత ఏడాది కూడా ప్రపంచంలోనే అతిపెద్ద వస్తువుల వాణిజ్య దేశంగా చైనా తన స్థానాన్ని నిలబెట్టుకుందని పేర్కొంది. 2025లో చైనా ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 6.1 శాతం పెరిగి 26.99 ట్రిలియన్ యువాన్లకు చేరుకోగా, దిగుమతులు 0.5 శాతం పెరిగి 18.48 ట్రిలియన్ యువాన్లుగా నమోదయ్యాయి. "అంతర్జాతీయ వాతావరణం తీవ్రమైన మార్పులకు లోనవుతూ, ప్రపంచ ఆర్థిక, వాణిజ్య క్రమం ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితుల్లోనూ చైనా విదేశీ వాణిజ్య రంగం సాధించిన విజయాలు అసాధారణమైనవి. ఎంతో కష్టపడి సాధించినవి." అని జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ (జీఏసీ) డిప్యూటీ హెడ్ వాంగ్ జున్ పేర్కొన్నారు. సంక్లిష్టమైన బాహ్య వాతావరణం నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ సాధించిన ఈ విజయాలు.. చైనా విదేశీ వాణిజ్య సంస్థల నాణ్యతలో మెరుగుదలని, ఉత్పత్తుల పోటీతత్వాన్ని, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారే సామర్థ్యాన్ని పూర్తిగా నిరూపిస్తాయని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ రీసెర్చ్ ఫెలో బాయి మింగ్ తెలిపారు.

## అశ్లీల డీప్‌ఫేక్‌లకు చెక్..
## గ్రోక్ ఏఐపై 'ఎక్స్' కఠిన ఆంక్షలు



రోజుల క్రితం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయిన ఎక్స్‌లో గ్రోక్ ఏఐ సాయంతో అశ్లీల కంటెంట్ ఫీచర్ అందుబాటులో ఉంది. దీంతో ఎక్స్ వేదికగా ప్రముఖుల ఫొటోలను అశ్లీలంగా మార్చి పోస్టులు చేశారు.దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం, ప్రసార మంత్రిత్వ శాఖ తీవ్ర స్థాయిలో స్పందించి ఎక్స్ కు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్', తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ 'గ్రోక్' ద్వారా అసభ్యకరమైన ఏఐ చిత్రాల సృష్టిని అడ్డుకోవడానికి సాంకేతిక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా నిజమైన వ్యక్తులను తక్కువ దుస్తుల్లో చూపేలా రూపొందించే డీప్‌ఫేక్ చిత్రాల వల్ల ఎదురైన తీవ్ర విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. అశ్లీల చిత్రాల సృష్టి చట్టవిరుద్ధమైన దేశాల్లో, ప్రాంతాల్లో, వ్యక్తులను బికినీలు, లోదుస్తులతో ఉన్నట్లుగా ఏఐ చిత్రాలను తయారు చేసే సదుపాయాన్ని 'జియోబ్లాక్' చేస్తున్నట్లు ఎక్స్ ప్రకటించింది. ఈ ఆంక్షలు పెయిడ్ సబ్‌స్క్రైబర్లతో సహా వినియోగదారులందరికీ వర్తిస్తాయని సంస్థ స్పష్టం చేసింది. అంతేకాకుండా, గ్రోక్ ద్వారా చిత్రాలను సృష్టించడం, వాటిని ఎడిట్ చేసే సదుపాయాన్ని ఇకపై కేవలం పెయిడ్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే పరిమితం చేసింది. ప్లాట్‌ఫామ్ నిబంధనలను ఉల్లంఘించే వారు, చట్టవిరుద్ధమైన పనులకు ఏఐని వాడుకునే వారిని గుర్తించి, బాధ్యులను చేసేందుకు ఈ నిబంధన అదనపు రక్షణ కవచంగా పనిచేస్తుందని ఎక్స్ తన 'సేఫ్టీ' హ్యాండిల్ ద్వారా వెల్లడించింది. సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ ఇతరుల ప్రైవసీకి భంగం కలిగించే చర్యలపై ఇకపై కఠినంగా వ్యవహరించనున్నట్లు సంస్థ స్పష్టం చేసింది.


## ఇన్ఫోసిస్ లాభం రూ.6,654 కోట్లు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మూడో త్రైమాసికానికి (అక్టోబరు-డిసెంబరు) ఇన్ఫోసిస్ ఏకీకృత ప్రాతిపదికన రూ.6,654 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.6,806 కోట్లతో పోలిస్తే 2.2 శాతం తగ్గింది. కొత్త కార్మిక చట్టాలను (లేబర్ కోడ్) అమలు చేసేందుకు ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కోసం 143 మి. డాలర్ల(దాదాపు రూ.1,289 కోట్లు)ను కేటాయించడం వల్లే లాభం తగ్గిందని కంపెనీ చెబుతోంది. ఈ కోడ్‌ల వల్ల వార్షికంగానూ సుమారు 15 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడొచ్చని తెలిపింది. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్‌లు కూడా వరుసగా రూ.2128 కోట్లు, రూ.718 కోట్ల మేర లేబర్ కోడ్ అమలుకు కేటాయించిన సంగతి విదితమే. ఇన్ఫీ కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.41,764 కోట్ల నుంచి 8.89 శాతం పెరిగి రూ.45,479 కోట్లకు చేరింది. 2025-26 జులై- సెప్టెంబరుతో పోలిస్తే అక్టోబరు- డిసెంబరులో సంస్థ నికర లాభం 9.6 శాతం తగ్గగా.. ఆదాయం 2.2 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి స్థిరకరెన్సీ రూపేణా ఆదాయ వృద్ధి అంచనాను 3- 3.5 శాతానికి పెంచింది. ఇంతకు మునుపు 2-3 శాతం వృద్ధిని అంచనా వేసింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తంగా 4.8 బిలియన్ డాలర్ల విలువైన పెద్ద కాంట్రాక్టులను దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన నేషనల్ హెల్త్ సర్వీస్ నుంచి అత్యధికంగా 1.6 బిలియన్ డాలర్ల కాంట్రాక్టును కంపెనీ పొందింది. కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్‌కు రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్స్ (ఆర్ఎస్‌యూ) రూపంలో రూ.3 కోట్ల మార్కెట్ విలువ చేసే స్టాక్ ఇన్సెటివ్స్‌ను మంజూరు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

# స్పోర్ట్స్

## కుర్రాడిలా రెచ్చిపోతున్న డేవిడ్ భాయ్..
# టీ20ల్లో అరుదైన రికార్డు!



అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో 14 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా ఈ ఫీట్ నెలకొల్పిన నాలుగో బ్యాటర్‌గా అవతరిచాడతడు. వార్నర్ కంటే ముందు వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్, మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్, ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలెక్స్ హేల్స్ ఈ మైలురాయికి

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వయసు పైబడుతున్నా కొద్దీ కుర్రాడిలా రెచ్చిపోతున్నాడు. 39 ఏళ్లలోనూ తనలో చేవ తగ్గలేదని నిరూపిస్తూ తన బ్రాండ్ క్రికెట్‌తో అభిమానులను అలరిస్తున్నాడు. రెండేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో సెంచరీలతో విరుచుకుపతున్నాడు. బిగ్‌బాష్ లీగ్‌లో విధ్వంసక శతకంతో రికార్డు నెలకొల్పాడు. పొట్టి ఫార్మాట్‌లో పదోసారి మూడంకెల స్కోర్ అందుకోవడంతో పాటు14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడీ చిచ్చరపిడుగు. ఫార్మాట్ ఏదైనా దూకుడే మంత్రంగా చెలరేగే డేవిడ్ వార్నర్ స్వదేశంలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో సెంచరీలతో మెరుస్తున్నాడు. జనవరి 3వ తేదీన హోబర్ట్ హరికేన్స్ బౌలర్లను ఉతికేస్తూ 57 బంతుల్లోనే వంద కొట్టి.. 130 పరుగులతో అజేయంగా నిలిచాడీ మాజీ ప్లేయర్. అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో అతడికి 9వ సెంచరీ అది. తాజాగా సిడ్నీ సిక్సర్స్ బౌలర్ల భరతం పట్టిన అతడు.. 101 రన్స్‌తో జట్టును గెలిపించాడు. గత నాలుగు మ్యాచుల్లో వార్నర్ స్కోర్లు.. 110 నాటౌట్, 82, 67 నాటౌట్, 130 నాటౌట్.

**14 వేల క్లబ్‌లో.. ఆ ముగ్గురితో**

పొట్టి ఫార్మాట్‌లో వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. సిడ్నీ సిక్సర్స్‌పై సెంచరీతో వీరవిహారం చేసిన అతడు అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో 14 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా ఈ ఫీట్ నెలకొల్పిన నాలుగో బ్యాటర్‌గా అవతరిచాడతడు. వార్నర్ కంటే ముందు వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్, మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్, ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలెక్స్ హేల్స్ ఈ మైలురాయికి చేరుకున్నారు. ప్రస్తుతం గేల్ 14,562 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. పొలార్డ్ 14,462 పరుగులతో, అలెక్స్ 14,449 రన్స్‌తో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. వార్నర్ 14,028 రన్స్‌తో నాలుగో స్థానంలో నిలిచాడు.

**విజయంతో వీడ్కోలు**

రెండేళ్ల క్రితం సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు వార్నర్. అనంతరం భారత్‌లో వరల్డ్ కప్ ట్రోఫీ గెలుపొదాక వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో మూడు ఫార్మాట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో బాదుడే పరమావధిగా అభిమానులను అలరించిన వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా మరొక రికార్డు లిఖించాడీ లెఫ్ట్ హ్యాండర్. ఏకంగా భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ (ఝఎష్త్రఱఅ ువఅఎబశ్రీఝుతీ) రికార్డు బద్దలు కొట్టాడీ ఆసీస్ స్టార్. ప్రస్తుతానికి వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. మరో విషయం ఏంటంటే.. వార్నర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

## అతడి కోసం బీసీసీఐ 'ప్లాన్ బి'.. రేసులో స్టార్ ప్లేయర్లు



టీ20 ప్రపంచకప్-2026కు ముందు టీమిండియాను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ గాయం బారిన పడగా.. తాజాగా ఈ జాబితాలోకి ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా చేరాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో సుందర్ గాయపడ్డాడు. దీంతో ఆఖరి రెండు వన్డేలతో పాటు టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడు టీ20 వరల్డ్‌కప్‌లో కూడా పాల్గొనడం కూడా అనుమానంగా మారింది. సుందర్ ప్రస్తుతం పక్కటెముకల గాయంతో బాధపడుతున్నాడు. తొలుత అతడిది సాధారణ వెన్ను నొప్పి అని వైద్యులు భావించారు. కానీ తర్వాత స్కాన్లలో అతడి గాయం తీవ్రమైనది తేలింది. దీంతో వాషింగ్టన్ మరో రెండు మూడు రోజుల్లో పునరావాసం పొందేందుకు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్లనున్నాడు. అక్కడి వైద్య బృందం సుందర్ పూర్తిగా కోలుకోవడానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వనున్నారు. అయితే సుందర్ విషయంలో బీసీసీఐ ప్లాన్ బితో ఉన్నట్లు తెలుస్తోంది. "వాషింగ్టన్ సుందర్ వరల్డ్‌కప్ లీగ్ దశ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే సూచనలు కన్పించడం లేదు. కాబట్టి సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ బ్యాకప్ ప్లాన్ గురుంచి కచ్చితంగా ఆలోచించాలి. మెడికల్ టీమ్ నుంచి పూర్తి రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్నారు. భారత్ తమ మొదటి రౌండ్ మ్యాచ్‌లు ఎక్కువగా అసోసియేట్ జట్లతో ఆడాల్సింది. కాబట్టి ప్రస్తుతానికి సుందర్ స్థానంలో ఎవరినీ భర్తీ చేసే ఆలోచనలో సెలెక్టర్లు ఉండకపోవచ్చు. అతడు కోలుకోవడానికి తగినంత సమయం దొరికే అవకాశముంది. సుందర్ జట్టుతో పాటు కొనసాగే అవకాశముంది. ఒకవేళ అతడు టోర్నీ కీలక దశ సమయానికి కోలుకుంటే నేరుగా ప్లేయింగ్ ఎలెవన్‌లో రానున్నాడని" బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా జనవరి 31 లోపు జట్లలో మార్పులు చేసుకునే అవకాశముంది. ఒకవేళ సుందర్ గ్రూప్ దశ దాటాక కూడా కోలుకోలేదని తేలితే, అతడి స్థానంలో మరొక ఆటగాడిని బీసీసీఐ తీసుకుంటుంది. సుందర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు రియాన్ పరాగ్, అయూశ్ బదోని, షాబాజ్ అహ్మద్ వంటి వారు రేసులో ఉన్నారు.

## బంగ్లాదేశ్‌కు ఐసీసీ బృందం..
## వరల్డ్‌కప్ మ్యాచ్‌ల అనిశ్చితికి తెరపడేనా?



టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తలరించాలనే విషయమై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బెట్టు వీడడం లేదు. ఇదివరకే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి కోరినా బంగ్లా బోర్డు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించేందుకు ఐసీసీ స్వయంగా రంగంలోకి దిగనుంది. చివరి ప్రయత్నింగా ఇద్దరు సీనియర్ ప్రతినిధులను బంగ్లా దేశ్ బోర్డు సభ్యులతో చర్చించేందుకు పంపించనుంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. వేదికలను కూడా ఖరారు చేసింది. కానీ, బంగ్లాదేశ్ బోర్డు మాత్రం తమ జట్టును భారత్‌కు పంపించబోమని భీష్మించుకుంది. దాంతో, ఆ దేశ బోర్డుతో చర్చలు మొదలెట్టింది ఐసీసీ. భద్రతా కారణాలరీత్యా ఇండియాలో ఆడబోమనే నిర్ణయంపై పునరాలోచన చేయాలని వీడియో కాల్‌లో కోరినప్పటికీ బంగ్లా బోర్డు 'అదేం కుదరదు' అంటోంది. అందుకని ఇద్దరు సీనియర్ ప్రతినిధులను ఆ దేశానికి పంపి.. వారికి భరోసా కల్పించాలని ఐసీసీ భావిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్‌ను తాము వేరుగా చూడబోమనే నమ్మకాన్ని వారికి కలిగించి.. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడేందుకు ఒప్పించనుంది.


**ఇండియాలో కాకుండా**


బంగ్లాదేశ్‌లో ఈమధ్య హిందువుల హత్య ప్రభావం చివరకు టీ20 ప్రపంచకప్‌పై పడింది. ఐపీఎల్ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కొనడంపై విమర్శలు వెల్లువెత్తడంతో.. చివరకు ముస్తాఫిజుర్‌పై వేటు పడింది. దాంతో, ఒక్క ఆటగాడికే భద్రత కల్పించలేని బీసీసీఐ ప్రపంచకప్‌లో మా జట్టుకు, కోచింగ్ సిబ్బందికి, అభిమానులకు రక్షణ ఇస్తుందనే నమ్మకం మాకు లేదని బంగ్లా బోర్డు అంటోంది. ఇదే కారణంతో వరల్డ్‌కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. అప్పటినుంచి బంగ్లా జట్టు మ్యాచ్‌లపై అనిశ్చితి నెలకొంది. ఇండియాలో కాకుండా ఎక్కడమైనా తాము ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడుతామని ఐసీసీతో వీడియో కాల్‌లో ఆ దేశ బోర్డు పునరుద్ఘాటించింది. ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో బంగ్లా తలపడాలి.



# ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్.. 'స్పిరిట్' విడుదల తేదీ ఖరారు!


రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్. కనుమ పండుగ సందర్భంగా ప్రభాస్ 25వ చిత్రం 'స్పిరిట్' విడుదల తేదీని ప్రకటించారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5వ తేదీన థియేటర్లలోకి రానుందని సందీప్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఈ పాన్ ఇండియా డైరెక్టర్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్'తో కొత్త ఒరవడి సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈసారి రెబల్ స్టార్ 25వ సినిమాతో వస్తున్నారు. భారీ యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతున్న స్పిరిట్‌పై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. సెన్సేషనల్ డైరెక్టర్, పాన్ ఇండియా స్టార్ కలయికలో వస్తున్న మూవీ కావడంతో హైప్ మామూలుగా లేదు. డిసెంబర్31న "ఇండియన్ సినిమా.. మీ అజానుబాహుడిని చూడు. ఆజానుబాహు.. హ్యాపీ న్యూ ఇయర్ 2026" అంటూ స్పిరిట్ ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియాలో పెట్టారు సందీప్ రెడ్డి. ఈసారి కనుమ సందర్భంగా సినిమా విడుదల తేదీని వెల్లడించారు డైరెక్టర్. కాప్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి ద్విమి హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న స్పిరిట్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, కాంచన వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా.. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.





# ప్రశాంత్ నీల్ యూనివర్స్‌లో అనిల్ కపూర్ కీలక అడుగు.. ఎన్టీఆర్ 'డ్రాగన్'లో బలమైన పాత్ర

లమ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. అధికారికంగా పాత్ర వివరాలు వెల్లడించకపోయినా, ఆయన షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఈ వార్తలకు బలం చేకూర్చింది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు.ల ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్ట్రాంగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్. మొత్తానికి, ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌కు తోడు అనిల్ కపూర్ లాంటి సీనియర్ స్టార్ జతకావడం 'డ్రాగన్' సినిమాను మరింత ఆసక్తికరంగా మార్చుతోంది. పాత్ర వివరాలు బయటకు వస్తే, ఈ హైప్ ఇంకెంత పెరుగుతుందో చూడాలి.



# విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కాంబోలో 'స్లమ్ డాగ్'.. కనుమ కానుకగా ఫస్ట్ లుక్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. పూరి స్టైల్ మాస్ నేరేటివ్‌కి, విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ యాక్టింగ్ కలిస్తే ఎలాంటి అవుట్‌పుట్ వస్తుందన్న ఆసక్తి సినీ వర్గాల్లో గట్టిగా కనిపించింది. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి టైటిల్, ఫస్ట్ లుక్ విషయంలో మేకర్స్ చాలా కాలంగా సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఆ సస్పెన్స్‌కు నేడు తెరపడింది. కనుమ పండుగ సందర్భంగా, అలాగే విజయ్ సేతుపతి పుట్టినరోజు కానుకగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సినిమాకు "స్లమ్ డాగ్" అనే ఇంట్రెస్టింగ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను లాక్ చేయగా, ఫస్ట్ లుక్ కూడా అదే స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఓ అంధుని పాత్రలో కనిపించడం ప్రధాన ఆకర్షణగా మారింది. కళ్లకు చూపు లేని పాత్రలో ఉన్నప్పటికీ, చేతిలో కత్తి పట్టుకుని ఉన్న అతని లుక్ సినిమా కథలో బలమైన కాన్‌ఫ్లిక్ట్, ఇంటెన్స్ ఎమోషన్స్ ఉండబోతున్నాయనే సంకేతాన్ని ఇస్తోంది. సాధారణంగా చూసిన పాత్రలకు భిన్నంగా, పూర్తి స్థాయి పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్‌లో విజయ్ సేతుపతి కనిపించబోతున్నాడని ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. పూరి జగన్నాథ్ సినిమాలంటే మాస్, రా అండ్ రియలిస్టిక్ టోన్‌కు కేరాఫ్ అడ్రెస్. అలాంటి దర్శకుడు, తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే విజయ్ సేతుపతితో కలిసి 'స్లమ్ డాగ్'ను తెరకెక్కించడం అంటే కథ, పాత్రలు చాలా డిఫరెంట్‌గా ఉండబోతున్నాయన్న అంచనాలు పెరిగాయి.





# 4 రోజుల్లోనే 'మన శంకరవరప్రసాద్‌గారు' రికార్డు

'మన శంకరవరప్రసాద్‌గారు' డబుల్ సెంచరీ కొట్టారు. చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో యాక్ట్ చేశాడు. సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా తొలిరోజే బ్లాక్‌బస్టర్ టాక్ సంపాదించుకుంది.

**డబుల్ సెంచరీ**

రెండురోజుల్లోనే సెంచరీ (రూ.100 కోట్లు) కొట్టిన ఈ మూవీ ఇప్పుడు నాలుగురోజుల్లోనే డబుల్ సెంచరీ (రూ.200 కోట్లు) మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'థియేటర్లలో విజిళ్లు.. బయటేమో హౌస్‌ఫుల్ బోర్డులు.. రెండువందల కోట్ల కలెక్షన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు శతకోటి వందనాలు' అంటూ చిరు- అనిల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ వీకెండ్ పూర్తయ్యేసరికి సినిమా మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

# బాక్సాఫీస్‌పై 'ధురంధర్' దూకుడు .. ఆరవ వారంలోనూ సరికొత్త మైలురాయి




రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద తన జోరు ఇంకా తగ్గించలేదు. విడుదలై ఆరు వారాలు పూర్తయినా, ఈ సినిమా కలెక్షన్ల పరంగా రోజుకో కొత్త రికార్డును నమోదు చేస్తూ ఇండియన్ సినీ పరిశ్రమలో అరుదైన ఘనతలు సాధిస్తోంది. ముఖ్యంగా విడుదలైన 42వ రోజున కూడా భారీ వసూళ్లు రాబట్టి సినీ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇండియన్ సినిమాల చరిత్రలో 42వ రోజున అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ధురంధర్ నిలవడం విశేషం. జనవరి 15న మాత్రమే ఈ చిత్రం సుమారు రూ.3 కోట్ల నికర వసూళ్లు సాధించింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఛావా (రూ.1.35 కోట్లు) పేరిట ఉండగా, దాన్ని భారీ తేడాతో ధురంధర్ బ్రేక్ చేసింది. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బలమైన పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. రూ.28 కోట్ల ఓపెనింగ్‌తో మొదలైన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే వంద కోట్ల మార్క్‌ను దాటేసింది. మొదటి వారాంతం ముగిసే సరికి దాదాపు రూ.103 కోట్ల వసూళ్లు నమోదు చేసి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తొలి వారం మొత్తం కలెక్షన్లు రూ.207 కోట్లకు పైగా ఉండటం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపించింది. రెండో వారం వచ్చాక కూడా గ్రాఫ్ పడిపోకుండా మరింత బలంగా నిలిచింది. ముఖ్యంగా వీకెండ్లలో ప్రేక్షకుల తాకిడి పెరగడంతో 9వ, 10వ రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు నమోదయ్యాయి. రెండో వారం ముగిసే సరికి మరో రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఆ తర్వాత మూడో, నాలుగో వారాల్లోనూ సినిమా స్థిరమైన రన్ కొనసాగిస్తూ వరుసగా రూ.172 కోట్లు, రూ.106 కోట్లకు పైగా వసూలు చేసింది. ఐదో వారం, ఆరవ వారాల్లో కొత్త సినిమాల పోటీ ఉన్నప్పటికీ ధురంధర్ తన స్క్రీన్లను నిలబెట్టుకుని మంచి వసూళ్లు రాబట్టింది. 39వ రోజు నుంచి 42వ రోజు వరకూ రోజుకు రూ.2 నుంచి 3 కోట్ల మధ్య కలెక్షన్లు రావడం ఈ సినిమాకు లభించిన అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు దేశీయంగా ఈ చిత్రం దాదాపు రూ.817 కోట్ల నికర వసూళ్లు నమోదు చేయగా, భారతదేశ గ్రాస్ కలెక్షన్లు రూ.976 కోట్లకు చేరుకున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com